f /manamnews
www.manamnews.com


# మనం

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
గురువారం
22-06-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 167
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

ఆషాఢ మాసం, గురువారం, తిథి : చవితి మ.05.28 వరకు, నక్షత్రం: ఆశ్లేష, తె : 04.18 వరకు, వర్జ్యం: మ.05.48-07.36 వరకు, దుర్ముహూర్తం: మ.03.20-04.12 వరకు, రాహుకాలం: మ.01.55-03.33 వరకు

## ఇండియాకు టెస్లా కంపెనీ

వచ్చే ఏడాది ఇండియాలో పర్యటించనున్న మస్క్

భారత భవిష్యత్తుపై నాకు నమ్మకం ఉంది

సీఈవో ఎలన్ మస్క్

2



## యోగా విశ్వవ్యాప్తం..
## దీనికి కాపీరైట్లు లేవ్..

ప్రపంచంతో ఆసనాలు వేయించిన మోదీ!

**యోగా కార్యక్రమం గిన్నిస్ రికార్డులకు ఎక్కింది**



### ఐరాసలో యోగా...

'సమస్త మానవాళి చర్చావేదిక అయిన ఐక్యరాజ్య సమితిలో మనం సమావేశమయ్యాం. ప్రపంచంలోని ప్రతి దేశస్థుడు ఇక్కడ ఉన్నారని తెలిసింది. యోగా అంటేనే ఏకం కావడం. మీరంతా ఒక్కచోటుకు రావడం కూడా ఒకరకమైన యోగానే.'

-నరేంద్ర మోదీ,

2

## పనితీరు బాగోలేకపోతే
# టిక్కెట్లు ఇవ్వను



### 175కి 175 సీట్లు కచ్చితంగా గెలవాలి : సీఎం జగన్

ఎమ్మెల్యేలు, జిల్లా పార్టీ అధ్యక్షులు, కో-ఆర్డినేటర్లకు దిశానిర్దేశం

పనితీరు మెరుగు పర్చుకోవాల్సిందే

ప్రజల్లో మంచి మార్కులు రావాల్సిందే

ఎల్లో మీడియా దుష్ప్రచారం తిప్పి కొట్టాలి

'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికీ వెళ్లండి

గతంలో ఎన్నడూ లేని విధంగా నాలుగేళ్లలోనే రాష్ట్రంలో మార్పులు తీసుకొచ్చాం

జగనన్న సురక్ష, గడపగడపకూ మన ప్రభుత్వంపై సీఎం సమీక్ష

**అమరావతి, జూన్ 21 (మనం న్యూస్):** 2024 ఎన్నికల్లో రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలకు 175 సీట్లు వైయస్ఆర్సీపీ అభ్యర్థులే కచ్చితంగా గెలవాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. గడపగడపకు కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకోవాలని సూచించారు. పనితీరు మెరుగు పర్చుకుని ప్రజల్లో మంచి మార్కులు కొట్టేయాలని, విషప్రచారాన్ని తిప్పికొట్టాలని సిఎం జగన్ మంత్రులు, ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. అలాగే ఎల్లో మీడియా దుష్ప్రచారాలను

..మిగతా 2లో



### వార్డు సచివాలయాల్లో 11 రకాల సేవలు ఫ్రీ..

11 రకాల సేవలు, ధ్రువీకరణ పత్రాల జారీకి ఎలాంటి సర్వీసు చార్జీలు వసూలు చేయకూడదు

2



## దేశవ్యాప్తంగా ఘనంగా యోగా డే

రాష్ట్రపతి భవన్‌లో యోగాలో ద్రౌపది ముర్ము

గుజరాత్‌లో లక్ష మందితో యోగా దినోత్సవం

2

## రాజకీయాలకు అతీతంగా
# రైతులకు అండ



రైతు సమస్యలపై ఉమ్మడి కార్యాచరణ

ఓ వైపు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే..

ద్వారంపూడి వంటి దళారులు రైతులను దోచుకుంటున్నారు

జనసేన అధినేత పవన్‌కల్యాణ్

వివరాలు.. 2లో

## వెంకటగిరికి బ్రాండ్ కల్పించాలి

ఇక్కడి చీరలకు అంతర్జాతీయ డిమాండ్

చేనేత కార్మికులకు హామీ ఇచ్చిన లోకేశ్

నెల్లూరు, జూన్ 21 (మనం న్యూస్): సీఎం జగన్ పాలనలో చేనేతలకు అన్ని విధాలుగా నష్టమేనని నారా లోకేశ్ విమర్శించారు. వెంకటగిరి అంటేనే చేనేత అని.. వెంకటగిరి చేనేతతో తనకు చాలా అనుబంధం ఉందని లోకేశ్ గుర్తుచేశారు. తిరుపతిలో ప్రచారానికి వచ్చినప్పుడు.. నేను నా తల్లికి, భార్యకు వెంకటగిరి చీరలు తీసుకెళ్లా. వెంకటగిరి హ్యాండ్లూమ్‌కి ఒక బ్రాండ్ ఉంది. దానికి కావాల్సింది మార్కెటింగ్ మాత్రమే అని నారా లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. డక్కిలిలో చేనేత కార్మికులతో లోకేశ్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టు రైతులను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని దుయ్యబట్టారు. వైసీపీ ప్రభుత్వం పట్టు రైతుల వ్యవస్థను భ్రష్టు పట్టించిందని ధ్వజమెత్తారు. జీఎస్టీ రూపంలో కూడా చేనేత సోదరులకు సమస్యలు ఎదురవుతు న్నాయని తెలిపారు. అనుభవం, అవగాహన లేనివాళ్లు పాలకులైతే సమస్యలు వస్తాయని విమర్శించారు. మంగళగి రిలో సమగ్ర చేనేత విధానాన్ని ప్రకటిస్తామని నారా లోకేశ్ తెలిపారు. డక్కిలిలో నారా లోకేశ్ యువగళం పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రలో ఎమ్మెల్యే ఆనం రామనారా యణరెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వెంకటగిరి నియోజకవర్గంలో ప్రభుత్వ వైఫల్యాలను లోకేశ్‌కు ఆనం చూపించారు. లోకేష్ పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందని, ప్రజల భవిష్యత్ కోసమే ఆయన యువగళం పాదయాత్ర చేస్తున్నారని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాల్సి ఉందని ఆనం వ్యాఖ్యానించారు.





## అసెంబ్లీ బాధ్యత వద్దు..

**పార్టీ పాత్ర కావాలి**

బాధ్యతలపై ఆసక్తి లేదు

ఎన్సీపి సీనియర్ నేత అజిత్ పవార్

2



## గవర్నర్‌తో సీఎం జగన్ భేటీ

**విజయవాడ, జూన్ 21 (మనం న్యూస్):** ముఖ్యమంత్రి జగన్ బుధవారం అనూహ్యంగా గవర్నర్‌ను కలిశారు. రాజ్‌భవన్‌కు వెళ్లిన సిఎం గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. వీరిద్దరూ ఏకాంతంగా మాట్లాడుకున్నారు. అనంతరం జ్ఞాపకను కూడా అందించారు. తరవాత సిఎం క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. ఇదంతా కేవలం మర్యాదపూర్వక పరామర్శ అని తెలుస్తోంది. అయితే రాష్ట్రంలో వివిధ అంశాలను గవర్నర్‌కు వివరించి ఉంటారని తెలుస్తోంది.

## కిడ్నాప్ వ్యవహారంలో రాజకీయ కోణం లేదు



కిడ్నాపర్లు డబ్బుల కోసమే ఎత్తుగడ వేశారు

వ్యాపారం కోసమే హైదరాబాద్‌కు షిఫ్ట్

విశాఖలో పరిస్థితులు బాగా లేవని ఎప్పుడూ అనలేదు

ఎంపి రఘురామ తీరు దారుణంగా ఉంది

కిడ్నాప్ వ్యవహారంపై ఎంపి సత్యానారాయణ ఆవేదన

వివరాలు.. 2లో

## ఏసీబీ వలలో అవినీతి చేప

ఎసిబికి చిక్కిన భీమవరం మున్సిపల్ కమిషనర్

భారీగా నగదు, బంగారం, ఆస్తుల గుర్తింపు

20 లక్షల నగదు స్వాధీనం



2



## మాతో పొత్తా?.. పద్ధతిగా ఉండదు!

శాంతిభద్రతల గురించి మాట్లాడే అర్హత మీకు లేదు

చంద్రబాబుపై సోమువీర్రాజు ఘాటు వ్యాఖ్యలు

**ప్రకాశం, జూన్ 21 (మనం న్యూస్):** బీజేపీని అవమానించేలా మాట్లాడే వ్యక్తితో పొత్తు ఆలోచన ఎలా? చేస్తామన్నారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు. ఈ క్రమంలో.. టీడీపీ అధినేత చంద్రబాబుపై ఘాటు వ్యాఖ్యలు చేశారాయన. ప్రత్యేక హోదా వద్దన్నది చంద్రబాబే. ఇప్పుడు ప్రత్యేక హోదా కావాలన్నది చంద్రబాబే. ప్రధానులను మార్చే శక్తి ఉన్నవాడిని..

..మిగతా 2లో

### మంచిమాట

'నిర్లక్ష్యం' అనే పదం చాలా చిన్నది. దానివల్ల కలిగే గాయం చాలా పెద్దది. అందుకే ఎవ్వరినీ నిర్లక్ష్యం చేయకూడదు.

శుభోదయం

## ఇండియాకు టెస్లా కంపెనీ

న్యూయార్క్: భారత్‌లో టెస్లా కంపెనీ ఏర్పాటు చేస్తామన్న విశ్వాసం ఉన్నట్లు ఆ కంపెనీ సీఈవో ఎలన్ మస్క్ అన్నారు. ప్రధాని మోదీతో ఆయన భేటీ అయిన తర్వాత ఈ వ్యాఖ్యలు చేశారు. వీలైనంత త్వరగానే టెస్లా సంస్థను ఇండియాలో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. భారత భవిష్యత్తుపై తనకు నమ్మకం ఉందని, ప్రపంచదేశాల్లో ఆ దేశానికి ప్రత్యేక స్థానం ఉందని మస్క్ అన్నారు. భారతీయ మార్కెట్‌పై ఆసక్తి ఉందా అని మస్క్‌ను ద వాల్ స్ట్రీట్ జర్నల్ ప్రశ్నించింది. దానికి ఆయన అవును అనే సమాధానం ఇచ్చారు. ఎనర్జీ నుంచి ఆధ్యాత్మికత వరకు అనేక అంశాలపై మస్క్తో చర్చించానని ప్రధాని తన ట్వీట్లో తెలిపారు. ఆ ట్వీట్కు మస్క్ రిప్లై ఇచ్చారు. వచ్చే ఏడాది ఇండియాలో పర్యటించనున్నట్లు మస్క్ వెల్లడించారు.

## దేశవ్యాప్తంగా ఘనంగా యోగా డే

న్యూఢిల్లీ, జూన్ 21 : శవ్యాప్తంగా యోగా డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ నేతలు దేశంలోని వివిధ ప్రాంతాల్లో యోగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్‌లో యోగాలో పాల్గొన్నారు. అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో ఐరాస నాయకత్వంతో కలిసి యోగా చేయనున్నారు. భారతీయులు కొత్త ఆలోచనలను స్వాగతించారని, వాటిని సంరక్షిస్తూ సెలబ్రేట్ చేసుకుంటున్నారని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్ మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్, కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్‌తో కలిసి యోగా చేశారు. గుజరాత్‌లో 9వ ప్రపంచ యోగా దినోత్సవం ప్రత్యేకతను చాటుకుంది. సూరత్‌లో నిర్వహించిన యోగాడే ఉత్సవాల్లో దాదాపు లక్ష మంది పాల్గొన్నారు. సూరత్‌లో జరిగిన యోగా డే ఈవెంట్ ఒకే చోట యోగా సెషన్ కోసం అత్యధిక మంది ప్రజలు గుమిగూడి కొత్త గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను నెలకొల్పింది. రాష్ట్రవ్యాప్తంగా 72వేల వేదికల్లో సుమారు 1.25 కోట్ల మంది యోగాడేలో పాల్గొన్నారని గుజరాత్ హోంమంత్రి హర్ష సంఘవి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ యోగాను ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యంలోకి తెచ్చారని పటేల్ అన్నారు. సూరత్‌లోని దుబాస్ ప్రాంతంలో నిర్వహించిన యోగాడే ఈవెంట్ సీఎం భూపేంద్ర పటేల్ పాల్గొన్నారు. ఔరత్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని రాష్ట్రస్థాయి కార్యక్రమంగా రాష్ట్రప్రభుత్వం నిర్వహించింది. సీఎం పటేల్ సమక్షంలో ఈవెంట్ జరగ్గా.. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, అధికారులు వివిధ జిల్లాల్లో కార్యక్రమాలలో పాల్గొన్నారు. దేశం 75 ఏళ్ల స్వాతంత్య్ర వేడుకలను జరుపుకుంటున్న వేళ సబర్మతి రివర్ ఫ్రంట్ (అహ్మదాబాద్), స్టాట్యూ ఆఫ్ యూనిటీ (కెవాడియా), వైట్ రాన్ ఆఫ్ కచ్, మోధేరా సన్ టెంపుల్ వంటి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 75 ఐకానిక్ ప్రదేశాల్లో యోగా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాలు, పట్టణాలు, నగరాలు, కాలేజీలు, ఆరోగ్య కేంద్రాలు, పోలీస్ హెడ్ క్వార్టర్స్, జైళ్లు, పోలీస్ స్టేషన్లు, పార్కులు వంటి బహిరంగ ప్రదేశాల్లో యోగా డే ఈవెంట్‌ను నిర్వహించారు.

## అసెంబ్లీ బాధ్యత వద్దు..

ముంబై, జూన్ 21 : తాను పార్టీలో కీలక బాధ్యతలు తీసుకుంటాను కానీ ప్రతిపక్ష నేత బాధ్యతలపై ఆసక్తి లేదని ఎన్సిపి సీనియర్ నేత అజిత్ పవార్ తెలిపారు. తనను అసెంబ్లీలో ప్రతిపక్ష నేత బాధ్యతల నుంచి తప్పించాలని బుధవారం ఆయన పార్టీ అధినాయకత్వనికి విజ్ఞప్తి చేశారు. పార్టీలో ఫలానా అని కాకుండా ఏ బాధ్యతలు అయినా అప్పగించినా స్వీకరిస్తానని వెల్లడించారు. నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సిపి) 24వ వ్యవస్థాపక దినోత్సవం ముంబైలో బుధవారం జరిగిన సందర్భంగా అజిత్ పవార్ తన మనసులోని మాట వెలుగులోకి తీకువచ్చారు. ప్రతిపక్ష నేతగా తాను సభలో ఉండాల్సినంత కఠినంగా ఉండరని ప్రచారం జరుగుతోందని ఆయన తెలిపారు. తనను ఈ బాధ్యతల నుంచి తప్పించాలని పవార్ కోరడం పలు ఇతర రకాల ఊహాగానాలకు దారి తీసింది. తనకు ఇష్టం లేకపోయినా పార్టీ ఎమ్మెల్యేల కోరిక మేరకు ఇంతవరకూ ఈ బాధ్యతలో ఉన్నానని వివరించారు. తనకు నచ్చిందేమిటీ? నచ్చనిది ఏమిటనేది తెలిపానని , ఇక నిర్ణయం తీసుకోవల్సింది పార్టీయే, అధినాయకత్వమే అని స్పష్టం చేశారు. ఎన్సిపిలో ప్రధాన బాధ్యతలను సుప్రియా సూలే, ప్రఫుల్ పటేల్కు అప్పగిస్తూ ఇటీవలే పార్టీ అధినేత శరద్ పవార్ కీలక నిర్ణయం తీసుకున్న తరువాతి క్రమంలో అజిత్ పవార్ అసంతృప్తితో ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. ఈ దశలో ఆయన ఈ ప్రకటన పార్టీలో ప్రకంపనలకు దారితీసింది.

## మాతో పొత్తా?.. పద్ధతిగా ఉండదు!

(మొదటిపేజీ తరువాయి)

కేంద్రంలో చక్రం తిప్పానంటాడుగా. మరి అప్పుడు రైల్వేజోన్ ఎందుకు తేలేకపోయాడు. నోటాతో పోటీపడే పార్టీ బీజేపీ అన్నారుగా.. ఇప్పుడు మాతో ఎలా పొత్తు పెట్టుకుంటారని బీజేపీ ఏపీ చీఫ్ సోమువీర్రాజు నిలదీశారు. సీబీఐని రాష్ట్రంలోకి రాకుండా నిషేధించిన వ్యక్తి చంద్రబాబు. ఇప్పుడు శాంతిభద్రతల గురించి మాట్లాడే అర్హత బాబుకు లేదు. చంద్రబాబు అధికారంలో ఉంటే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయా?. తిరుపతిలో హోంమంత్రి అమిత్ షాపై దాడి చేస్తే.. వాళ్ల మీద చర్యలు తీసుకున్నావా?. చంద్రబాబు తన వైఖరి మార్చుకోవాలి.. లేకుంటే పద్ధతిగా ఉండదు అంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారాయన.

# యోగా విశ్వవ్యాప్తం..

వాషిగ్టన్, జూన్ 21 : ప్రపంచంలో ఎవరైనా, ఎక్కడైనా యోగాను ఆచరించవచ్చని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. యోగాకు కాపీరైట్లు లేవని అన్నారు. ఐక్యరాజ్య సమితిలో నిర్వహించిన యోగా దినోత్సవ కార్యక్రమానికి మోదీ నేతృత్వం వహించారు. వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు, ప్రజలు హాజరైన ఈ కార్యక్రమం గిన్నిస్ రికార్డుల్లోకి ఎక్కింది. భారతదేశ ప్రాచీన సంస్కృతి అయిన యోగాకు ఎలాంటి కాపీరైట్లు లేవని, రాయల్టీలతో సంబంధం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఎవరైనా, ఏ వయసువారైనా, ఎక్కడైనా యోగాను ఆచరించవచ్చని స్పష్టం చేశారు. అసలైన విశ్వవ్యాప్త కసరత్తు యోగా అని మోదీ పేర్కొన్నారు. న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో జరిగిన చారిత్రక యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని.. ప్రపంచంలోని వివిధ దేశాలకు చెందిన రాయబారులు, ఐరాస ప్రతినిధులు, ప్రముఖులు, సాధారణ ప్రజలతో కలిసి యోగా చేశారు. అంతకుముందు, ఐక్యరాజ్య సమితి కార్యాలయంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులు అర్పించిన ప్రధాని మోదీ.. అక్కడికి విచ్చేసినవారిని ఉద్దేశించి ప్రసంగించారు. 2023 ఏడాదిని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా జరుపుకోవాలని భారత్ గతేడాది చేసిన ప్రతిపాదనకు ప్రపంచదేశాలన్నీ మద్దతు తెలిపిన విషయాన్ని మోదీ గుర్తు చేసుకున్నారు. యోగా కోసం మరోసారి ప్రపంచం ఏకం కావడం చూస్తుంటే సంతోషంగా ఉందని అన్నారు.

**గిన్నిస్ రికార్డ్..**

కాగా, మోదీ నేతృత్వం వహించిన ఈ యోగా కార్యక్రమం గిన్నిస్ రికార్డులకు ఎక్కింది. అత్యధిక దేశస్థులు పాల్గొన్న యోగా కార్యక్రమంగా రికార్డు సృష్టించింది. ఇందుకు సంబంధించి ధ్రువీకరణ పత్రాన్ని గిన్నిస్ ప్రతినిధులు ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్‌కు అందజేశారు. ఈ కార్యక్రమానికి 140 దేశాలకు చెందిన ప్రజలు రావాల్సి ఉండగా.. 135 దేశాలకు చెందినవారు వచ్చారని గిన్నిస్ రికార్డుల సంస్థ ప్రతినిధి మైఖేల్ ఎంప్రిక్ తెలిపారు. ఇది ప్రపంచ రికార్డని చెప్పారు. దౌత్యవేత్తలు, కళాకారులు, విద్యావేత్తలు, వ్యాపారవేత్తలు సహా వివిధ వర్గాలకు చెందిన వ్యక్తులు యోగా డేలో భాగమైనట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఉదయం నుంచే పెద్ద ఎత్తున ఐరాస ప్రధాన కార్యాలయానికి ప్రజలు పోటెత్తారని పేర్కొన్నారు.



**గిన్నిస్ రికార్డు సర్టిఫికెట్ అందుకుంటున్న రుచిరా కాంబోజ్**

ఐరాస 69వ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న సమయంలో ప్రధాని మోదీ.. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవాలని ప్రతిపాదన చేశారు. భారత్ 2014లో చేసిన ప్రతిపాదనకు ప్రపంచదేశాల నుంచి అనూహ్య మద్దతు లభించింది. 175 ఐరాస సభ్యదేశాలు భారత్ ప్రతిపాదనకు ఆమోదం తెలిపాయి. దీంతో ఏటా జూన్ 21న యోగా దినోత్సవం జరుపుకోవాలని ఐక్యరాజ్య సమితి తీర్మానిస్తూ 2014 డిసెంబర్‌లో ప్రకటన చేసింది.

అంతకుముందు, యోగా డే సందర్భంగా వీడియో ద్వారా సందేశం ఇచ్చారు మోదీ. ఈ ఏడాది యోగా దినోత్సవం మరింత ప్రత్యేకమని చెప్పారు. ఆర్కిటిక్, అంటార్కిటికాలోని రీసెర్చ్ స్టేషన్లలో ఉన్న భారతీయ పరిశోధకులు సైతం ఈ ఏడాది యోగా డేలో పాల్గొంటున్నారని తెలిపారు. ప్రజల మధ్య విభేదాలను తొలగించి అందరినీ ఏకం చేసే సంప్రదాయాలను భారత్.. ఎప్పటి నుంచో పాటిస్తూ వస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు మోదీ. భారత ప్రజలు కొత్త ఆలోచనలను స్వాగతిస్తూనే.. దేశంలోని సమున్నత వైవిధ్యాన్ని చాటుకుంటూ వస్తున్నారని అన్నారు. 'యోగా అంతర్దృష్టిని మెరుగుపరుస్తుంది. మనసుతో అనుసంధానం చేస్తుంది. జీవులందరి మధ్య ఉండే ఐకమత్యాన్ని అనుభూతి చెందేలా చేస్తుంది. యోగా ద్వారా మనమంతా విభేదాలను తొలగించుకోవాలి. ఏక్ భారత్, శ్రేష్ఠ్ భారత్ అనే స్ఫూర్తిని చాటి చెబుతూ ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి' అని భారతీయులకు సందేశం ఇచ్చారు మోదీ.

**గుటెరస్ ట్వీట్**

అంతకుముందు, ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ సైతం యోగా దినోత్సవం సందర్భంగా ప్రపంచదేశాల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శరీరాన్ని, మనసును ఏకం చేసే శక్తి యోగాకు ఉందని ఆయన పేర్కొన్నారు. 'భయంకర రీతిలో విభజనకు గురైన ఈ ప్రపంచానికి ప్రాచీన పద్ధతులతో కలిగే ప్రయోజనాలు అమూల్యమైనవి. స్వర్గంలాంటి ప్రశాంతతను యోగా మనకు అందిస్తుంది. ఒత్తిడిని తగ్గించి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. క్రమశిక్షణ, ఓపికను నేర్పుతుంది. సంరక్షణ కోరుకుంటున్న ప్రకృతి, భూమితో మన ఉన్న అనుసంధానాన్ని పెంచుతుంది' అని గుటెరస్ తెలిపారు.

# పనితీరు బాగోలేకపోతే టిక్కెట్లు ఇవ్వను

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలకు వివరించాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం, జగనన్న సురక్ష వర్క్ షాప్‌లో పలువురు ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డివార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాయంలో సీఎం జగన్ నేతృత్వంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం వర్క్‌షాప్‌లో ఎమ్మెల్యేలు, మంత్రులు, నియోజకవర్గ సమన్వయకర్తలు, జిల్లా అధ్యక్షులు, రీజనల్ కో ఆర్డినేటర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేల పనితీరుపై సమీక్షించిన సీఎం... కొంతమంది ఎమ్మెల్యేల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. 20 మంది ఎమ్మెల్యేల పనితీరు అస్సలు బాగోలేదని తేల్చిచెప్పారు. వీరందరికీ త్వరలోనే వ్యక్తిగతంగా పిలిచి చెబుతాను.. అప్పటికీ పనితీరు మార్చుకోపోతే నా నిర్ణయం నేను తీసుకుంటాను. మిగతా వాళ్లలో కూడా దాదాపుగా సగం మంది పనితీరు మెరుగుపరచుకోవాల్సిందే. పనితీరు బాగుంటేనే ఎమ్మెల్యేలను కొనసాగిస్తాం. పనితీరు బాగోలేకపోతే కొనసాగించడం పార్టీకి నష్టమవుతుంది. ఇప్పటి వరకూ చేసిన సర్వే వివరాలన్నీ నా వద్ద ఉన్నాయి. ఇక్కడి నుంచి చేసే సర్వేలో మీ గ్రాఫ్‌లు పెరగాల్సిందే. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మీరు గ్రాఫ్ పెరిగేందుకు ఉపయోగించుకోండి. మీరు ప్రతి ఇంటికి వెళితే గ్రాఫ్ పెరుగుతుంది.... లేకపోతే మీ గ్రాఫ్ పెరగదు. మీరు బాగా పనిచేస్తే పార్టీకి ఉపయోగం ఉంటుంది. అలా జరగకపోతే మిమ్మల్ని మార్చడం మినహా నాకు వేరే ప్రత్యామ్నాయం ఉండదు. మీ పనితీరు బాగోలేని పక్షంలో టిక్కెట్లు ఇవ్వను.... చివరిలో మీరు నన్ను బాధ్యుడిని చేయవద్దని ఎమ్మెల్యేలకు జగన్ స్పష్టం చేశారు. కొన్ని మీడియా సంస్థలు మనకు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నాయని ఇందుకు దీటుగా సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా మనం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాను ఉపయోగించుకొని అబద్దాలు, విషప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అలాగే రెండు రోజుల్లో ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అందరూ ఛాలెంజ్‌గా తీసుకోవాలని సూచించారు. ప్రతీ సచివాలయానికి ఎమ్మెల్యే, అధికారులు వెళ్లి కూర్చొని ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు. వారు అడిగిన ప్రతీ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేలకు స్పష్టం చేశారు. జనం అడిగిన సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని ఎమ్మెల్యేలకు సూచించారు. అధికారులు కూడా వాటిని పరిష్కరించాలని సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. సోషల్ మీడియా ద్వారా మనం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయండి. ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాను ఉపయోగించుకొని అబద్దాలు, విషప్రచారాన్ని తిప్పికొట్టండని ముఖ్యమంత్రి సూచించారు. ఈసారి వర్క్‌షాపులో ఎమ్మెల్యేల అటెండెన్స్ తీసుకోకపోవడంపై చర్చ జరిగింది. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అందరూ ఛాలెంజ్‌గా తీసుకోవాలని సూచించారు. ప్రతీ సచివాలయానికి ఎమ్మెల్యే, అధికారులు వెళ్లి కూర్చొని ప్రజల సమస్యలు తెలుసుకోవాలన్నారు. వారు అడిగిన ప్రతీ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి హితవు చేశారు. జనం అడిగిన సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని ఎమ్మెల్యేలకు సూచించారు. అధికారులు కూడా వాటిని పరిష్కరించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు.

# వార్డు సచివాలయాల్లో 11 రకాల సేవలు ఫ్రీ..

అమరావతి, జూన్ 21 (మనం న్యూస్) : ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నెల 23 నుంచి ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమ నిర్వహణకు నిర్ణయించింది. జగనన్నకు చెబుదాంకు అనుబంధంగా అన్ని రకాల ప్రజా వినతులను సంతృప్త స్థాయిలో పరిష్కరించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా అన్ని గ్రామ, వార్డు సచివాలయాల వద్ద ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నారు. ఈ ప్రధానంగా 11 రకాల సేవలు, ధ్రువీకరణ పత్రాల జారీకి ఎలాంటి సర్వీసు చార్జీలు వసూలు చేయకూడదని నిర్ణయం తీసుకుంది.

జగనన్న సురక్ష కార్యక్రమం: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించాలని నిర్ణయించిన జగనన్న సురక్ష కార్యక్రమం విధి విధానాలను ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్, ఎంపీడీవోలతో సహా వివిధ నుంచమండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో జూలై 1 నుంచి సచివాలయాల వారీగా ఈ ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నారు. వలంటీర్లతో పాటు సచివాలయాల సిబ్బంది ఈ నెల 24 నుంచే ఇంటింటికీ వెళ్లి ఈ కార్యక్రమం గురించి వివరిస్తారు. అంతేకాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ రకాల వ్యక్తిగత ధ్రువీకరణ పత్రాల జారీకి వినతులను సేకరిస్తారు. క్యాంపుల నిర్వహణ సమయంలో వినతుల స్వీకరణ, పరిష్కారం కోసం రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్, సర్వీసు రిక్వెస్టు డెస్కు వేర్వేరుగా ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ప్రత్యేక అధికారుల నియామకం: క్యాంపుల పర్యవేక్షణకు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అధికారులను జిల్లా కలెక్టర్లు నియమిస్తారు. మండలాల వారీగా ఎంపీడీవో, తహసీల్దార్ల ఆధ్వర్యంలో రెండు వేర్వేరు బృందాలను ఏర్పాటు చేస్తారు. ఏ రోజు ఏ సచివాలయం పరిధిలో క్యాంపు నిర్వహిస్తున్నారో ముందస్తుగా అందరికీ తెలిసేలా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొనే సిబ్బంది, వలంటీర్లకు ముందస్తుగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. సచివాలయాల వద్ద నిర్వహించే క్యాంపుల్లో ఈ 11 సర్వీసులకు ఎలాంటి సర్వీసు చార్జీలు ఉండవని ప్రభుత్వం పేర్కొంది. అయితే, మ్యుటేషన్ ఆఫ్ ట్రాన్సాక్షన్‌కు సంబంధించి పాస్ పుస్తకాల జారీకి దరఖాస్తుదారులు చెల్లించాల్సిన స్టాట్యుటరీ చార్జీలను మాత్రం వసూలు చేస్తారు.

11 సేవలు ఉచితంగా: ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు (కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు).. ఆదాయ ధ్రువీకరణ పత్రం, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, మరణ ధ్రువీకరణ పత్రం, మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్ (భూకొనుగోలు అనంతరం ఆన్లైన్లో నమోదు), మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్ (ఆన్లైన్లో భూవివరాల నమోదులో మార్పులు చేర్పులు), వివాహ ధ్రువీకరణ పత్రం (పట్టణ ప్రాంతాల్లో 90 రోజుల్లోగా, గ్రామీణ ప్రాంతాల్లో 60 రోజుల్లోపు), ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డులో మొబైల్ నంబర్ అప్డేట్, కౌలు గుర్తింపు కార్డులు (సీసీఆర్సీ) కొత్త రేషన్‌కార్డు లేదా రేషన్‌కార్డు విభజన వంటి సేవలు సర్వీసు చార్జీలు లేకుండా అందించనున్నారు.

## ఎసిబి వలలో అవినీతి చేప

ఏలూరు, జూన్ 21 (మనం న్యూస్): డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు ఏసిబి కాల్ సెంటర్, ఏసిబి యాప్ ద్వారా అవినీతి అధికారులపై వచ్చిన ఫిర్యాదులతో పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మున్సిపల్ కమిషనర్ సబ్బి శివ రామ కృష్ణ అక్రమ ఆర్జనపై సోదాలు చేపట్టారు. సబ్బి శివరామ కృష్ణ ఆదాయానికి మించి అక్రమ ఆస్తులు సంపాదించడని అవినీతి నిరోధక శాఖ అధికారులకు అందిన సమాచారం మేరకు ఏసిబి అధికారులు మున్సిపల్ కమిషనర్ క్వాటర్స్, భీమవరం, పాలకొల్లు, బాపట్ల, తణుకు విజయవాడ లోని సోదాలు నిర్వహించి భారీగా అక్రమ ఆస్తులను గుర్తించారు. సోదాలలో గుర్తించిన ఆస్తుల వివరాలు ఇలా ఉన్నాయి. పాలంగి గ్రామం, ఉండ్రాజవరం మండలంలో వ్యవసాయ భూమి 3.03 ఎకరాలు. భీమవరంలో ఒక భవనం, తణుకులో రెండు భవనాలు. పాలకొల్లులో ఒక భవనం, ఒక ఖాళీ నివాస స్తలము. విజయవాడలో రెండు అపార్ట్‌మెంట్లు, ఇంట్లో నగదు 20,00,000/. మరియు 500 గ్రాముల బంగారం. రెండు కార్లు ఒక ద్విచక్ర వాహనన్ని పట్టుకున్నారు. సోదాల్లో మొత్తం 20,00,000 లక్షల నగదుతో పాటు బంగారం, విలువైన పత్రాలు స్వాధీనం చేసుకున్న అవినీతి నిరోధక శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇంకా సోదలను కొనసాగిస్తున్నారు.అవినీతి అధికారులపై ప్రజల ఫిర్యాదు కోసం 14400 అవినీతి నిరోధక శాఖ ప్రజల కోసం ప్రత్యేకంగా అందుబాటులో ఉంచింది. 14400 నెంబర్‌ను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని, ఎవరైనా అధికారులు వేధింపులకు పాల్పడితే ప్రజలు ఈ నెంబర్ ద్వారా అవినీతి నిరోధక శాఖ అధికారులను సంప్రదించవచ్చని డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి పేర్కొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా రైతులకు అండ

కాకినాడ, జూన్ 21 (మనం న్యూస్): రైతు సమస్యల పరిష్కారానికి ఉమ్మడి కార్యాచరణ ప్రకటిస్తామని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా రైతులకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ఏపీలో రైతులకు గిట్టుబాటు ధరలు కూడా దక్కడం లేదని తెలిపారు. కోనసీమ అంటే తనకు భయమని, ఇంత ప్రేమ ఉన్నచోట కోపం కూడా ఉంటుందని వ్యాఖ్యానించారు. కాకినాడ సభలో పవన్ మాట్లాడుతూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. వైసీపీ అక్రమాలు చదివి చదివి.. తనకు సైట్ పెరిగిపోయిందన్నారు. స్వయంశక్తితో ఎదిగిన కుటుంబం తమదని స్పష్టం చేశారు. ఉభయ గోదావరి జిల్లాకు అండగా ఉంటానని పవన్ హామీ ఇచ్చారు. ఓ వైపు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే.. ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి లాంటి వాళ్లు సునాయాసంగా సంపాదిస్తున్నారని ఆరోపించారు. ద్వారంపూడి వంటి దళారులు రైతులను దోచుకుంటున్నారని దుయ్యబట్టారు. ఉత్పత్తి కులాల దగ్గర పెట్టుబడి లేనందునే దళారులు శాసిస్తున్నారని, జనసేన అధికారంలోకి రాగానే.. ఆ పెట్టుబడి సాయం అందిస్తామని పవన్‌కల్యాణ్ ప్రకటించారు.

## విద్యుత్ ఉద్యోగ సంఘాలతో మంత్రుల చర్చలు

అమరావతి, జూన్ 21 (మనం న్యూస్): విద్యుత్ ఉద్యోగసంఘాల సమస్యలను పరిష్కరిస్తామని, అలాగే సిఎం జగన్ దృష్టికి తీసుకుని వెళతామని సంఘాల ప్రతినిధులకు మంత్రులు పెద్దిరెడ్డి రామంద్రారెడ్డి, కారుమూరు నాగేశ్వరరావులు హామీ ఇచ్చారు. సంఘాల నేతలతో సచివాలయంలో వీరు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగసంఘాలు, పలు అసోసియేషన్లకు చెందిన ప్రతినిధులు ఉద్యోగుల డిమాండ్లను మంత్రులకు వివరించారు. ప్రస్తుత విధానం కొనసాగిస్తూ సింగిల్ మాస్టర్ స్కేల్ అమలు చేయాలని కోరారు. జెన్కో ఉద్యోగులకు అలవెన్స్‌లు, ఇతర అలవెన్స్ లను యథాతథంగా కొనసాగించాలని, వెయిటేజీతో పాటు ఫిట్ మెంట్లను కొనసాగించాలని, అలాకాని పక్షంలో అధిక ఫిట్ మెంట్ ఇవ్వాలని కోరారు. ఇంధనశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్ మాట్లాడుతూ ప్రస్తుతం విద్యుత్ రంగం ఆర్థిక పరిస్థితిని అర్థంచేసుకుని ఉద్యోగులు సహకరించాలని కోరారు. ఆర్థికంగా లోటుతో ఉన్న విద్యుత్ రంగాన్ని కాపాడుకునేందుకు అన్ని రకాల ఖర్చులను తగ్గించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. అదే క్రమంలో ఉద్యోగుల డిమాండ్ లను కూడా ప్రభుత్వం సానుకూలంగానే పరిశీలిస్తోందని తెలిపారు. అనంతరం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగసంఘాల డిమాండ్‌లను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెడతామన్నారు. వారం రోజుల్లో మరోసారి ఉద్యోగసంఘాల ప్రతినిధులతో భేటీ ఏర్పాటు చేస్తామని, అందరికీ ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే వన్ మెన్ కమిషన్ నివేదికపై ఉద్యోగసంఘాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో దానిని పూర్తిస్థాయిలో పరిగణలోకి తీసుకోవడం లేదని వివరించారు.

# కిడ్నాప్ వ్యవహారంలో రాజకీయ కోణం లేదు

విశాఖపట్నం, జూన్ 21 (మనం న్యూస్): తమ కుటుంబాన్ని హింసించి, కిడ్నాప్ చేస్తే కొందరు దాన్ని కూడా రాజకీయం చేస్తున్నారని ఎంపీ రఘురామకృష్ణరాజుపై విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రఘురామకృష్ణ గజ్జి కుక్క అని.. ఇష్టం వచ్చినట్లు ఢిల్లీ నుంచి మాట్లాడుతారని మండిపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ..ఎంపీ కొడుకుని, భార్యని 50 గంటల బంధించి, హింసిస్తే దీన్ని కూడా రాజకీయం చేస్తున్నారన్నారు. కిడ్నాప్ కేసులో అరెస్ట్ అయిన హేమంత్ మీద 13 కేసు, రాజేష్ మీద 45 కేసులు ఉన్నాయని తెలిపారు. హేమంత్‌తో తమకు ఎలాంటి లావాదేవీలు లేవని.. కేవలం డబ్బులు కోసం ఇదంతా చేశారని చెప్పారు. అనుమానం ఉంటే తన కాల్ డేటా ఐదు సంవత్సరాలు చెక్ చేసుకోవాలన్నారు. అందరూ కోరుతున్నారు కాబట్టి ఘటనపై సీబీఐ ఎన్ఐఏ విచారణ వేయాలని తానే స్వయంగా కోరుతున్నట్లు తెలిపారు. విశాఖపట్నంలో వ్యాపారాలకు అనుకూల పరిస్థితులు లేవని చెప్పలేద న్నారు. తాను రాజకీయాల్లో ఉండడంతో ప్రతిదీ వక్రీకరిస్తున్నారని, తెలంగాణలో వ్యాపారం చేయాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఎక్కడ ఉన్నా ప్రాజెక్టుని పూర్తి చేస్తామన్నారు. ఈ ఘటనలో ఏ పార్టీకి, ఎవరికి, ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కేవలం డబ్బులు కోసమే ఇదంతా చేశారని ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ వెల్లడించారు. ఈ కేసులో సీబీఐ విచారణ జరిపితే కిడ్నాపర్లు ఇంట్లో ప్రవేశించిన నాటి నుంచి బయటకు వెళ్ళే వరకూ అన్ని బయటికి వస్తాయన్నారు. ఎర్ర గంగిరెడ్డితో తనకు లావా దేవీలు ఉన్నాయని చెప్పడం బాధగా ఉందన్నారు. వెయ్యి కోట్లు రూపాయలు లావా దేవీలు జరిగాయని ఆరోపణలు చేస్తున్నారని.. అసలు తన ఆస్తి మొత్తమే అంత ఉండబోదన్నారు. కిడ్నాపర్లు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే వారి నెంబర్‌లు అడిగారని ఎంవీవీ తెలిపారు. గంజాయి తాగుతూ చాలా దారుణంగా ప్రవర్తించారని పేర్కొన్నారు. ఈ కిడ్నాప్ వెనుక మరే ఇతర కోణం ఉందా అంటూ మీడియాలో వచ్చిన కథనాలు బాధ కలిగించాయని తెలిపారు. హేమంత్,రాజేష్ ఇద్దరూ కూడా రౌడీ షీటర్‌లు అని.. జైలులో ప్లాన్ వేసుకున్న ప్రకారం ఈ కిడ్నాప్ జరిగిందని వివరించారు. గడిచిన ఐదు సంవత్సరాల కాలంలో తన ఫోన్ కాల్స్ రికార్డు తీసుకోవచ్చుని... ఎప్పుడూ హేమంత్‌తో మాట్లాడలేదన్నారు ఎంవీవీ. విశాఖలో రక్షణ లేదు అనడం కరెక్ట్ కాదని... అందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని అభిప్రాయపడ్డారు. పోలీసులు కిడ్నాప్ ఘటన జరిగిన రెండు గంటలులో ట్రేస్ అవుట్ చేశారని తెలిపారు. నేరాలు, మత ఘర్షణలు వంటివి అన్నీ ప్రభుత్వాల హయాంలో జరిగాయి.. ఇలాంటివి జరుగుతూనే ఉంటాయన్నారు. బిజినెస్ విషయంలో తాను హైదరాబాద్‌కి షిఫ్ట్ అయిపోతున్నట్టు స్పష్టం చేశారు. వ్యాపారం విషయంలో ఏదో రకంగా బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని వాపోయారు. మనస్తాపంతో మాత్రమే ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకూడదు అనే ఉద్దేశ్యంతో హైదరాబాద్‌కి షిఫ్ట్ అవుతున్నట్టు పేర్కొన్నారు. జనసేన, చంద్రబాబు లాంటి వాళ్లు మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. ఆయన పాలనలో కూడా ఇలాంటి ఘటనలు జరిగాయని గుర్తు చేశారు. పవన్ మాట్లాడుతూ తప్పు చేసిన వారిని ఎన్ కౌంటర్ చేసేయాలని అన్నారని.. బీజేపీ విష్ణు కుమార్ రాజు తనపై ప్రెస్‌మీట్ పెట్టి, మరలా తన ఆఫీసుకి పరామర్శకు వస్తానని కబురు పంపారని తెలిపారు. కిడ్నాప్‌లో కుట్ర కోణం దాగివుందని... ఎంపీ చెప్పింది సినిమా కథలా ఉందన్నారని తనకి కూడా సినిమా ట్విస్ట్‌లానే అనిపించిందన్నారు.

## ఆస్తిపన్ను చెల్లింపుదారులకు విజ్ఞప్తి



తిరుపతి కార్పొరేషన్, జూన్ 21, మనం న్యూస్ : మునిసిపల్ కార్పొరేషన్ కు 2023-24 మొదటి అర్ధ సంవత్సరం కు చెల్లించాల్సిన ఆస్తి పన్నులపై వడ్డీ లేకుండా చెల్లచడానికి ఈ నెలాఖరు వరకే గడువుందని, పన్ను బకాయిదార్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత బుధవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసారు. జూలై 1 నుంచి పన్ను బకాయిలపై రూ.100కి రూ.2 వంతున వడ్డీ పడుతుందని కమిషనర్ హరిత తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ వారికి చెల్లించవలసిన ఆస్తి పన్నులు, ఖాళీ జాగా పన్నులు, నీటి చార్జీలు, భూగర్భ మురుగునీటి చార్జీలు, ఈ జూన్ నెల 30వ తారీఖు లోపు మొదటి అర్ధ సంవత్సరమునకు వడ్డీ లేకుండా చెల్లించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పన్ను చెల్లింపుదారులందరూ వెంటనే పన్నులు చెల్లించవలసిందిగా తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత విజ్ఞప్తి చేసారు.

## రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ ఛైర్మన్‌కు సన్మానం



బంగారు పాల్యం, జూన్ 21, మనం న్యూస్ : చిత్తూరు జిల్లా జడ్పీ మాజీ చైర్మన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నియమించిన రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ చైర్మన్ బంగారు పాల్యం మండలానికి చెందిన ఎం.బి.కుమార్ రాజాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చిత్తూరు జిల్లాసేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర పాల ఏకరి కార్పొరేషన్ నూతన చైర్మన్‌గా ఎం.బి .కుమార్ రాజాను నియమించింది. ఈ సందర్భంగా బంగారు పాల్యం చైర్మన్ స్వగృహం నందు వైసిపి సేవాదళ్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో చైర్మన్ ఎంబి కుమార్ రాజాను శాలువా గజమాలతో ఘనంగా సత్కరించి చిత్రపటాన్ని బహూకరించారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ బి.దత్తాత్రేయ రెడ్డి,ప్రకాష్ రెడ్డి, వడ్డరె మరియు కురబ,ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్లు మొగిలీశ్వర్, అమర్నాద్ ,ఎల్లప్ప చిత్తూరు జిల్లా యువత ఉపాధ్యక్షుడు మహేంద్ర, దిలీప్ రాజా, భానుప్రకాష్ రెడ్డి, కుమార్ శివ, తిరుమల, తదితర నాయకులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదాన పథకానికి విరాళం



శ్రీకాళహస్తి, జూన్ 21, మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వర దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి విజయవాడ వాసి ఆర్కే కిషోర్ లక్షల వెయ్యి నూట పదహారు రూపాయలు విరాళం అందజేశారు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులుఅంజూరు శ్రీనివాసులుకి విరాళాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు మాట్లాడుతూ అన్ని దానాల కంటే కూడా అన్నదానం చాలా గొప్పదని తెలియజేశారు స్వామి అమ్మవార్ల దర్శనార్థం విచ్చేసిన భక్తుల కోసం ఏర్పాటుచేసిన నిత్య అన్నదానానికి విరా ళాలను అందజేసిన యార్లగడ్డ ఆర్కె కిషోర్‌కి కుటుంబ సభ్యులుకి తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల చల్లని దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.వారికి ఆలయ ఛైర్మన్ ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేయించిస్వామి-అమ్మవార్ల శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ పిల్లలు తల్లులకు అవగాహన



రామకుప్పం, జూన్ 21, మనం న్యూస్ : రామకుప్పం లోని ఐదు అంగన్వాడీ కేంద్రాలు పిల్లలు తల్లులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐ. సి. డి. ఎస్ సూపర్ వైజర్ సి. పద్మావతి పాల్గొని అంగన్వాడీ పిల్లలకు పుట్టినతేది నమోదు ఉండాలని ఆదారు కార్డు ఉండాలన్నారు ప్రీ స్కూలు పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలన్నారు అంగన్వాడీకి పంపించే పిల్లలకు ఆటలు పాటలువిద్యను అందించి ఒత్తిడి లేకుండా చూడడం పాలు గ్రుడ్డు నాణ్యమైన భోజనం అందించడం జరుగుతుందన్నారు అదే విదంగా తల్లులకు, గర్భవతులకు,బాలింతిలకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పి. సీతాలక్ష్మి ఆర్. మంజుల టి. పద్మ ఆర్. నాగారత్న జి. ఎస్ సుశీల మరియు గర్భవతులు బాలింతలు పాల్గొన్నారు

# సంతృప్తికర స్థాయి పెరిగేలా జగనన్నకు చెబుదాం

- అర్జీలను పరిష్కరించాలి
- అర్జీదారులకు అర్థమయ్యే విధంగా ఎండార్స్‌మెంట్ పంపాలి
- జగనన్నకు చెబుదాం అర్జీలను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు
- ఏపీ డెయిరీ డెవలప్ మెంట్ కో-ఆపరేటివ్ ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు అన్నమయ్య జిల్లా జగనన్నకు చెబుదాం
- కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్, అహ్మద్ బాబు జగనన్న చెబుదాం
- కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్



మదనపల్లె, జూన్ 21, మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిసాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజలలో సంతృప్తికర స్థాయి పెరిగేలా అర్జీలను పరిష్కరించాలని ఏపీ డెయిరీ డెవలప్ మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు అన్నమయ్య జిల్లా జగనన్నకు చెబుదాం కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్, అహ్మద్ బాబు వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సభాభవనం నందు జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా వివిధ శాఖలలో వచ్చిన అర్జీల పై జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ తో కలిసి ఏపీ డెయిరీ డెవలప్ మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు అన్నమయ్య జిల్లా జగనన్నకు చెబుదాం కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్, అహ్మద్ బాబు అన్ని శాఖల హెచ్వోడీలతో సమక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ డెయిరీ డెవలప్ మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు అన్నమయ్య జిల్లా జగనన్నకు చెబుదాం కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్, అహ్మద్ బాబు మాట్లాడుతూ...ప్రజా సమస్యల సత్వర పరిష్కారార్థం జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా స్వీకరించిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. బాధితుల అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోగా క్లియర్ చేయాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్నకు చెబుదాం కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ఈ కార్యక్రమాన్ని హెచ్ వోడి లు పకడ్బందీగా అమలు చేయాలన్నారు. 1902కి వచ్చే ఫిర్యాదుల విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ చూపి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖలలో వచ్చిన జగనన్నకు చెబుదాం అర్జీలపై హెచ్వోడీలతో క్షుణ్ణంగా రివ్యూ నిర్వహించారు. తర్వాత జరిగే సమావేశానికి అర్జీలు పెండింగ్ లేకుండా అధికారులు పక్కాగా నోట్స్ తయారు చేసుకొని హాజరు కావాలన్నారు. అర్జీలు పెండింగ్ ఉన్నట్లయితే సహించేది లేదని హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ మాట్లాడుతూ... జగనన్నకు చెబుదాం అర్జీలను రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు స్వయంగా పరిశీలించడం జరుగుతుందని ప్రతి అధికారి ఈ కార్యక్రమాన్ని సీరియస్గా తీసుకొని పనిచేయాలన్నారు. హెచ్ ఓడిలు కిందిస్థాయి సిబ్బందిపై ఆధారపడకుండా స్వయంగా అర్జీలు చదివి క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీదారునికి అర్థమయ్యే విధంగా స్పష్టంగా ఎండాస్మెంటు ఇవ్వాలన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ముఖ్యంగా డ్రింకింగ్ వాటర్ భూమి సర్వే హద్దులు, కొలతలు, పట్టాదారు పాస్ పుస్తకాలు, అడంగల్, వన్ బి, తదితర సమస్యలపై అర్జీలు వస్తుంటాయని ఈ అర్జీలకు ఎప్పటికప్పుడు నిర్ణీత కాలవ్యవధిలోగా నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. జిల్లాలోని ప్రతి అధికారి సంతృప్త స్థాయిలో వినతుల పరిష్కారమే లక్ష్యంగా పని చేయాలన్నారు. జగనన్నకు చెబుదాం ఫిర్యాదులపై సంబంధిత శాఖల అధికారులు కింది స్థాయి సిబ్బందితో సమీక్ష నిర్వహించి ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, మదనపల్లె, రాయచోటి, ఆర్డీవోలు మురళి, రంగస్వామి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి సి.గురు ప్రకాష్ రావు, డిపిఓ ధనలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య, ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజ్, హౌసింగ్ పీడీ శివయ్య, డిఆర్ డిఎ పిడి సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సమస్యలపై సత్వరమే స్పందించండి

- ఈ సదస్సులో అందిన ప్రతి అర్జీని వ్యక్తిగతంగా పర్యవేక్షించడం జరుగుతుంది
- అర్జీదారుని సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపండి
- రెవిన్యూ శాఖ ప్రతిష్టను పెంచండి
- కొత్తగానియామకం అయిన విఆర్‌ఓ లు శాఖకు సంబంధించిన పరిజ్ఞానాన్ని పెంచుకోండి
- జిల్లా జాయింట్ కలెక్టర్

ఐరాల, జూన్ 21 మనం న్యూస్ : జిల్లాలో రెవిన్యూ సమస్యల పరిష్కారంపై తహశీల్దార్ లు వెంటనే స్పందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు పేర్కొన్నారు.బుధవారం రెవిన్యూ సదస్సుల నిర్వహణలో భాగంగా పూతలపట్టు నియోజకవర్గ పరిధిలోని మండలాలకు సంబంధించిన రెవిన్యూ సమస్యల పై పూతలపట్టు ఎంపిడిఓ కార్యాలయం నందు రెవెన్యూ సదస్సు జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు..ఇందులో భాగంగా ప్రజల నుండి అర్జీల ను స్వీకరించారు. అనంతరం జే సి మాట్లాడుతూ జిల్లాలో రెవిన్యూ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు రెవిన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, ఈ సదస్సుల నిర్వహణలో భాగంగా మొదట కుప్పం నియోజకవర్గంలో సదస్సు నిర్వహించగా తరువాత పూతలపట్టు నందు నిర్వహించడం జరుగుతున్నదని, ఇలా ప్రతి బుధవారం ఒక నియోజకవర్గ మండల కేంద్రంలో సదస్సులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెవిన్యూకు సంబంధించి కలెక్టరేట్‌లో కాని, తహశీల్దార్ కార్యాలయంలో అందిన ప్రతి అర్జీపై పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తహశీ ల్దార్లను ఆదేశించారు. అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై దృష్టి పెట్టాలని, సమస్య పరిష్కారం కాని పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారునికి పూర్తిగా వివరించాలని తెలిపారు. తద్వారా రెవిన్యూ శాఖ యొక్క ప్రతిష్ట పెంచేలా అధికారులు, సిబ్బంది పని చేయాలని సూచించారు. కొత్తగా నియామకం కాబడిన వి ఆర్‌ఓలు, విఆర్‌ఏలు రెవిన్యూ శాఖకు సంబంధించిన పూర్తి పరిజ్ఞానంను పెంచుకోవడానికి దృష్టి పెట్టాలని, రెవిన్యూ రికార్డుల నిర్వహణ సంబంధిత అంశాలకు సంబంధించిన నమోదు తదితర అంశాల పై అవగాహన పెంచుకోవడం ద్వారా సమ స్యల పరిష్కారానికి మార్గం సుగమం అవుతుందన్నారు. ఈ రెవిన్యూ సదస్సు నందు చిత్తూరు ఆర్డిఓ రేణుక, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి నియోజక వర్గ పరిధిలోని తహశీల్దార్లు, సర్వేయర్లు, ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధునిక వసతులతో స్విమ్మింగ్ పూల్ నిర్మాణం చేపట్టండి



- ఫుట్ పాత్‌లపై ఆక్రమణలు తొలగించండి
- కమిషనర్ హరిత

తిరుపతి కార్పొరేషన్, జూన్ 21, మనం న్యూస్ : వినాయక సాగర్ వద్ద నిర్మిస్తున్న స్విమ్మింగ్ పూల్ ను ఆధునిక వసతులతో ఉండేలా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కరకంబాడి మార్గంలో గల వినాయక సాగర్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం ఇంజినీరింగ్ అధికా రులతో కలసి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత పరిశీలించారు. పనులు సకాలంలో జరగక పోవడం పట్ల కమిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సాగర్ లో జరుగుతున్న అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షణ చేయాలని ఆదికారులను ఆదేశించారు. లాన్ లు, గార్డెనింగ్ పనులు బాగా చేయాలన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా పబ్లిక్ అనౌన్స్ మెంట్ సిస్టమ్, సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఐలాండ్ వెళ్ళే మార్గంలో బారికెడ్ మధ్య ఎక్కువ గ్యాప్ ఉందని పిల్లలకు ఇబ్బందులు లేకుండా డబుల్ బారికెడ్ ఏర్పాటు చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్లే ఏరియా చుట్టూ రెయిలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. సాగర్ లోపల ఉన్న చెత్తను తొలగించే పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న స్విమ్మింగ్ పూల్ పనులను పరిశీలించారు. అత్యాధునిక వసతులతో ఉండేలా నిర్మాణాలు చేపట్టాలన్నారు. పక్కనే ఉన్న ట్రాన్స్ఫర్ స్టేషన్ ను పరిశీలించి మరమ్మత్తులు త్వరగా చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం లీలామహల్ కూడలి నుండి కరకంబాడి మార్గంలో ఫుట్ పాత్ లు, డ్రెయినేజీ కాలువలను పరిశీలించారు. ఫుట్ పాత్ ల ఆక్రమణలు తొలగించాలన్నారు. అలాగే డ్రైనేజీ కాలువల పై కప్పు లేని ప్రాంతంలో గ్రిల్స్ ఏర్పాటు చేయాలన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ కాలనీకి స్మశాన స్థలం

- అప్పగించిన ఎమ్మార్వో శిరీష



చంద్రగిరి, జూన్ 21, మనం న్యూస్: చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీ అంబేద్కర్ కాలనీ ప్రజలకు స్మశాన స్థలంను తాహసిల్దార్ శిరీష అప్పగించారు. గత కొన్ని ఏళ్లుగా స్మశానస్థలం లేక సొంత స్థలాలల్లో శవాలను పూడ్చుకొనే వారు. గ్రామస్తులందరూ స్మశాన స్థలం కోసం స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, వైఎస్ఆర్సిపి చంద్రగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డిల దృష్టికి సమస్యలను తీసుకెళ్లారు. రెవెన్యూ అధికారులు ఒకటి, రెండు, స్థలాలను గుర్తించి. తాహసిల్దార్ శిరీషకు తెలియజేశారు. తాహ సీల్దార్ అంబేద్కర్ కాలనీ స్మశాన స్థలం పరిశీలించి సర్వేనెంబర్ 299/ఎ,లో 25 సెంట్లు స్థలాన్ని కేటాయించారు. ఒకటి రెండు రోజుల్లో జంగిల్ క్లీన్ చేసుకోమని గ్రామస్తులకు తాహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటరత్నం.పార్టీ నాయకులు పానేటి చెంగల్రాయులు, సిహెచ్ రెడ్డప్ప,గేనే నాగ భూషణం, కసాగోపాల్, ఈశ్వరయ్య, నాగరాజు, రెవిన్యూ అధికారులు ఆర్ఐ సులోచనమ్మ, వీఆర్వో, శ్రీనివాసులు, వీఆర్ఏ బాల సుబ్రమణ్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పానగల్ గంగమ్మను దర్శించుకున్న పవిత్రరెడ్డి



శ్రీకాళహస్తి, జూన్ 21, మనం న్యూస్ : పానగల్ శ్రీ గంగమ్మ తల్లి జాతర సందర్భంగాబుధవారం అమ్మవారిని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె పవిత్ర రెడ్డి దర్శించుకున్నారు. గంగమ్మ జాతర కమిటీ ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు బుజ్జి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మధు రెడ్డి, దాము రెడ్డి, ఆర్కాడు హేమంత్, శ్రీరాములు, జ్ఞానాంబ వారి సునీల్ రెడ్డి, కార్తీక్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన, నిరాశ, నిస్పృహాలకు చక్కటి ఔషదం యోగా

- సిమ్స్‌లో ఘనంగా 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవం







తిరుపతి, జూన్ 21, మనం న్యూస్: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (సిమ్స్) శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డావ రామ్ తెలియచేశారు. ఈ సందర్భంగా పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డావ శరణ్ బి సింగ్ మాట్లాడుతూ... 2014లో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లిలో ప్రధానమంత్రి నరేంద్ర మోడి అంతర్జాతీయ యోగా దినోత్సవంను ప్రవేశపెట్టారు. అప్పటి నుంచి జూన్ 21వ తేది యోగా ఆవశ్యకత, బలం, సమతుల్యత, ఫిట్నెట్ పెంచడంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన కార్యక్రమంగా యోగా నిలిచిందని తెలిపారు. అదే విధంగా యోగా థీమ్(ఒకే కుటుంబం- ఒకే ప్రపంచం)' అనే నినాదంతో ఈ సంవత్సరం యోగా దినోత్సవాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని విశ్వవిద్యాలయాల్లో జరుపుకుంటున్నాయని, ఇది ప్రపంచ ప్రజలందరికీ భారతదేశం అందించిన బహుమతిగా కొనియాడారు. అందరి ఆరోగ్యం సంక్షేమం కోసం యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని యోగా మానసిక సమస్యలకు పరిష్కారం చూపుతుందని మానసిక ఒత్తిడుల నుండి ఉపశమం కలిగిస్తుందని ప్రతి రోజు యోగా చేయడం వలన ఆందోళన, నిరాశ, నిస్పృహాలకు చక్కటి ఔషదం యోగా అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ ఫిజియాలజి డావ శర్వాణి మాట్లాడుతూ... అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21వ తేది జరుపుకుంటారని, యోగా చేయడం ద్వారా మానసిక, శారీరక శ్రేయస్సు కోసం యోగా ఉపయోగపడుతుందని, యోగాసనాలు కండరాల బలహీనతలను తొలగించి శరీరం దృఢంగా ఉంచడంలో సహాయపడుతాయని, రోజు యోగా చేయడం వలన సుఖమైన నిద్ర కలుగుతుందని, తద్వార ఒత్తిడికి దూరమయ్యి ఆరోగ్యంగా వుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా దాదాపు 20 రోజులుగా యోగా శిక్షణను అందించిన యోగా గురువులు యస్.వి.సురేస్, అలాగే సిద్ద క్లినికల్ రీసెర్చ్ యూనిట్కు చెందిన డావకె.సామ్రాజ్, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల ప్రిన్సిపల్‌డావ శరణ్ బి సింగ్ను దుశ్శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యం.బి.బి.యస్, నర్సింగ్, ఫిజియో థెరఫి విద్యార్థులు సిద్దా వైద్యులు, కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరఫి ప్రిన్సిపల్ డావమాధవి, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డావసుధారాణి, కె.భూపాల్, శ్రీ పద్మావతి మహిళా వైద్య కళాశాల డాక్టర్లు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు..

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం





- నగర మేయర్ డాక్టర్ శిరీష
- కమిషనర్ హరిత

తిరుపతి కార్పొరేషన్, జూన్ 21, మనం న్యూస్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, ప్రతి ఒక్కరు చిన్నతనం నుండే యోగాను జీవితంలో ఒక భాగం చేసుకోవాలని నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత అన్నారు. 9 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని తిరుపతి నగర పాలక సంస్థ, జిల్లా యోగా అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం తిరుపతి ప్రకాశం పార్క్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నగర మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ముఖ్య అతిధులుగా హాజరై కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన కామన్ యోగా ప్రోటోకాల్‌ను తగిన సమయంలో అందరితో పాటు సాధన చేశారు. అనంతరం తిరుపతి నగర మేయర్ డాక్టర్ శిరీష మాట్లాడుతూ, యోగ సాధన మానసిక, శారీరక రుగ్మతలకు ఒక దివ్య ఔషదమని తెలిపారు. యోగా సాధన క్రమశిక్షణ గల జీవన విధానాన్ని అందిస్తుందని తెలిపారు. సుమారు 5000 సంవత్సరాలు చరిత్ర కలిగిన యోగ శాస్త్రం భారతదేశం యొక్క సంపద. నేడు ప్రపంచం మొత్తం యోగ యొక్క ప్రాముఖ్యతను గుర్తించి ఆచారిస్తున్నారు. ముఖ్యంగా కరోనా సమయంలో యోగ, ప్రాణాయామ, ధ్యానం ప్రాముఖ్యత పెరిగిందని తెలిపారు. యోగా చెయ్యడం వలన ఫ్లెక్సిబిలిటీ, ఫిట్నెస్, ఆరోగ్యం, రోగ నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. యోగా అంటే ఐక్యత. అందుకే యోగ సాధనతో వసుదైక కుటుంబం నినాదంతో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ హరిత మాట్లాడుతూ, యోగ సాధన ప్రతి ఒక్కరికి బాల్యం నుండే అలవాటు చెయ్యాలని తల్లి తండ్రులకు సూచించారు. యోగతో పాటు పిల్లలకి ఇష్టమైన వ్యాయామం, క్రీడలను ప్రోత్సాహించాలని తెలిపారు. యోగ సాధనతో పిల్లల ఏకగ్రత, జ్ఞాపక శక్తి పెరుగుతుంది కాబట్టి నిరంతర సాధన అలవాటు చేసుకోవాలని కోరారు. తల్లితండ్రులు కూడా సాధన చేస్తూ పిల్లలతో చేయించడం మంచిదని తెలిపారు. అనంతరం 9 వసంతాలు పూర్తి చేసుకున్న అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి అందరికి శుభాకాంక్షలు తెలిపారు. తరువాత చిన్నపిల్లలచే ప్రదర్శింపబడిన సంగీత తో కూడిన యోగ విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. చిన్నారులకి ముఖ్య అతిధుల చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి యోగ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు అధ్యక్షత వహించగా, యోగ మాస్టర్ కల్పలత అందరిచే యోగ సాధన చేయించారు. అసోసియేషన్ సభ్యులు కిరణ్ కుమార్, హైమావతి, శివ, యుగంధర్, రామూర్తి పాల్గొన్నారు.

## రేపు ఎస్ఈబి స్టేషన్‌లో వాహనాలు వేలం



ములకలచెరువు, జూన్ 21, మనం న్యూస్ : ములకలచెరువు ఎస్ఈబి స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలకు రేపు శుక్రవారం వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్ఈబి సిఐ మల్లిక ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలంలో ద్విచక్ర వాహనాలు వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలం పాటల్లో పాల్గొనేవారు ఉదయం 10 గంటలకు ఆధార్ కార్డు తీసుకుని వచ్చి పేరు నమోదు చేసుకోని రూ 1000/- డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని, వేలంలో పాల్గొనని వారు తిరిగి ఆ డబ్బు వాపసు తీసుకోవచ్చని ఎస్ఈబి సీఐ మల్లిక తెలిపారు.

## నల్లచిన్నెపల్లె గంగమ్మను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి



రామసముద్రం, జూన్ 21, మనం న్యూస్: రామసముద్రం మండలం నల్లచిన్నె పల్లె గ్రామంలో గంగమ్మను దర్శించుకున్న మాజీ ఎంఎల్ఏ తిప్పారెడ్డి, గంగమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించిన తిప్పారెడ్డి, పంటలు బాగాపండి, వర్షాలు బాగా పడి రైతులు సుఖ శాంతుల తో ఉండాలని అమ్మవారిని కోరుకుంటున్నానని అన్నారు, వారి వెంట, నాయకులు ప్రజలు పాల్గొన్నారు,టిడిపి మాజీ ఎంఎల్ఏ దొమ్మలపాటి రమేష్ కుమారుడు యశస్విరాజ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు వారి వెంట మండలటిడిపి నాయకులు, క్లస్టర్ ఇన్చార్జ్ గజ్జలసీతయ్య, దేవరింటి శ్రీనివాసులు, చాణక్య తేజ్, కాప్పల్లె రమణ, సర్పంచ్ ఇంజమ్వెంకటరమణ కోవాకృష్ణ, బందెలశివప్ప, రంగాని వెంకటేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## 26న రామకుప్పం మండలంలో మంత్రి పెద్దిరెడ్డి పర్యటన



రామకుప్పం, జూన్ 21, మనం న్యూస్ : రామకుప్పం మండలంలో సోమవారం రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటించనున్నట్లు చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ కుప్పం నియోజక వర్గ వై. సి. పి ఇన్ చార్జ్ కె. ఆర్. జె భరత్ మరియు మండల వై. సి. పి అధ్యక్షుడు బాబూరెడ్డి ఎం. పి. పి సుబ్రహ్మణ్యం జడ్. పి. టి. సి నితిన్ కో కన్వీనర్ చంద్రారెడ్డి ప్రకటన ద్వారా వెల్లడించారు రామకుప్పం మండలంలో సోమవారం ఉదయం 9 గంటలకు పంద్యాల మడుగు మరియు పి.ఎం.కె తాండా గ్రామ పంచాయితీలలో ,10 గంటలకు గోరివిమాకులపల్లి గ్రామ పంచాయి తీ 11 గంటలకు బంధార్లపల్లి 12 ముద్దనపల్లి నారాయణపురం తాండ మధ్యాహ్నం 1 గంటకి మానేంద్రం 2 గంటలకు శింగసముద్రం 3 గంటలకు రాజుపేట మరియు బైపరడ్లపల్లి 4 గంటలకు చెల్దిగానిపల్లి 5 గంటలకు కొంగనపల్లి గ్రామపంచాయితీల్లో పర్యటించనున్నట్లు తెలిపారు మంత్రి ఆయా పంచాయితీల్లో పర్యటన భాగంలో సంబంధిత సర్పంచ్ ఎం. పి.టి. సి పంచాయితీ పార్టీ అధ్యక్షులు వై. సి. పి కుటుంబ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష



మదనపల్లి, జూన్ 21, మనం న్యూస్ : కార్యాలయంలో బుధవారం సభా భవనం నందుజగనన్నకు చెబుదాం గ్రామ వార్డు సచివాలయాలు, హాస్పిటల్స్, హౌసింగ్, నాడు-నేడు, రీ-సర్వే, జగనన్న సురక్ష, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్‌తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహిస్తున్న ఏపీ డెయిరీ డెవలప్ మెంట్ కో ఆప రేటివ్ ఫెడరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు అన్నమయ్య జిల్లా జగ నన్నకు చెబుదాం కార్యక్రమం స్పెషల్ ఆఫీసర్, అహ్మద్ బాబు ఐఏఎస్. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గంగాధర్ రావు, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, మదనపల్లె, రాయచోటి, ఆర్డీవోలు మురళి, రంగస్వామి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి సి.గురు ప్రకాష్ రావు, డిపిఓ ధనలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండయ్య, ల్యాండ్ అండ్ సర్వే ఏడి జయరాజ్, హౌసింగ్ పీడీ శివయ్య, డిఆర్ డిఎ పిడి సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్విజ్ పోటీలలో ముగ్గురు విద్యార్థులకు బహుమతులు ప్రధానం

బంగారుపాలెం, జూన్ 21, మనం న్యూస్ : చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం మండలం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో భారతీయ రిజర్వు బ్యాంకు ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఉన్నత పాఠశాల ల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగినది.ఇందులో మండలంలోని పన్నెండు ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొని 20 మార్కులు రాత పరీక్ష రాయడం జరిగినది.ఇందులో నల్లగాంపల్లి గ్రామం పి. డి.వి. ఖండిగ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఏ. లక్ష్మీప్రియ, భానుమతి టీం 5000 రూపాయలు మొదటి బహుమతిని ఇవ్వడం జరిగింది. టేకుమంద ఉన్నత పాఠశాల విద్యార్థులు ు పల్లవి, జీవిత టీమ్ రెండవ బహుమతిని4000 రూపాయలు పొందినారు. మంగళపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు హేమ, లహరి టీమ్ మూడవ బహుమతిని3000 రూపాయలు పొందారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రాన్ని ఎంఈఓ అందజేశారు.మొదటి బహుమతి పొందిన జడ్పీహెచ్ఎస్ పిడివి కండ్రిగ నల్లగాంపల్లి విద్యార్థుల టీమ్ ఈ నెల 28 తేదీ న జిల్లా స్థాయిలో జరిగే పోటీలులో పాల్గొంటారు ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారి పి నాగేశ్వరరావు, సహాయకులు ప్రసాద్ బాబు, మండలం లోని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈనెల ఆఖరిలోపు నాడు నేడు పనుల మౌలిక సదుపాయాలు పూర్తి కావాలి

- జగనన్న విద్యా కానుక బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తి చేయాలి
- జాయింట్ కలెక్టర్



తిరుపతిటౌన్, జూన్ 21, మనం న్యూస్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు -నేడు కార్యక్రమంలో భాగంగా నిర్మితమవుతున్న పాఠశాల భవనాలు మరియు ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాటు వేగవంతం చేసి జూన్ నెల ఆఖరి నాటికి పూర్తి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డికె బాలాజీ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టర్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు మనబడి నాడు - నేడు, జగనన్న విద్యా కానుక, తదితర మౌలిక సదుపాయాల పురోగతిపై డీఈవో, డిప్యూటీ డిఇఓ మండల విద్యాశాఖ అధికారులు, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. లక్ష్యం మేరకు దశలవారీగా రెండవ దశ నాడు నేడు పనులలో పురోగతి ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. పాఠశాల భవనాల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్న వాటిలో స్టేజి వారి పురోగతి ఉండేలా చర్యలు చేపట్టి జూన్ ఆఖరి లోపు పాఠశాలల మౌలిక సదుపాయాలు పూర్తి కావాలని అన్నారు. జిల్లాలో మంజూరు చేసిన 398 కిచెన్ షెడ్లలో 395 పురోగతిలో ఉన్నాయని తెలిపారు. పాఠశాలల్లో విద్యుదీకరణ పనులు 632 గాను 631 పురోగతిలో ఉన్నాయని, మిగిలినవి గడువులోపు పూర్తి చేయాలని తెలిపారు. జగనన్న విద్యా కానుక కిట్లను సకాలంలో అందించి బయోమెట్రిక్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. నాడు నేడు ఫేజ్ 1లో పూర్తి కాకుండా మిగిలిన పనులను ఫేజ్ 2 లో 886 పాఠశాలలో రూ.25.23 కోట్లతో చేపట్టినట్లు తెలిపారు. ఎస్టిమేట్లను శుక్రవారం లోపు పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఉద్దేశించారు. ప్రతి బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరేలా చర్యలు చేపట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శేఖర్,ఎస్ ఎస్ ఎ ప్లానింగ్ కోఆర్డినేటర్ రామచంద్రారెడ్డి, కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి సురేష్, తదితర విద్యాశాఖ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పాల ఏకిరి కార్పెంటర్ సంఘం చైర్మన్‌గా ఎంబి కుమార్ రాజా




బంగారు పాల్యం, జూన్ 21, మనం న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పాల ఏకిరి కార్పొరేషన్ సంఘం చైర్మన్గ ఎంబి కుమారాజనం ఎన్నికైన సందర్భంగా ఆయన బుధవారం బంగారుపాలెం మండలం లోని ఆయన నివాసమందు వైయస్సార్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి. రాష్ట్ర మంత్రి పుంగనూరు శాసనసభ్యులు జిల్లా పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి. తన కుమారుడు పార్లమెంటు సభ్యులు మిధున్ రెడ్డికి నాకు ఈ పదవి రావడానికి సహరించిన పెద్దలు నాతోటి వైయస్సార్ పార్టీ కార్యకర్తలకు మరొకసారి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వైయస్సార్ పార్టీకి ఎల్లవేళలా సేవ చేసి 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్ పార్టీ జెండా మోసి ప్రతి కార్యకర్తకు అండగా ఉండి రాష్ట్రంలో జిల్లాలో మండలాల్లో ప్రతి కార్యకర్త కలుపుకొని వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గెలిపించి మరొకసారి ముఖ్యమంత్రిగా చూడడమే మన కార్యకర్తల ఉద్దేశం అని కార్యకర్తల సమావేశంలో అన్నారు. అనంతరం మాజీ ఎంపీపీ సుగుణాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా లో మండలాల్లో వైయస్సార్ పార్టీ 2024 ఎన్నికల్లో గెలిపిస్తామని కార్యకర్తల సమావేశంలో తెలిపారు. అంతకుముందు సీనియర్ నాయకుడు వైఎస్ఆర్ పార్టీ పెద్దాయన తుమ్మ కుప్పం విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త వైయస్సార్ పార్టీకి అండగా ఉండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి రానున్న ఎన్నికల్లో మరొకసారి వైఎస్ఆర్ పార్టీ పట్టం కట్టే విధంగా చూడాలని కార్యకర్తల సమావేశంలో మీడియా సమావేశంలో తెలిపారు. అంతకు ముందు కూరప సంగం డైరెక్టర్ అమర్నాథ్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఒకరికి సంక్షేమ పథకాలు తెలిపి వైయస్సార్ పార్టీని గెలిపించే విధంగా చూడాలని కార్యకర్తలకు తెలియజేశారు. అలాగే రాష్ట్రములో 56 డైరెక్ట్ పోస్టులు ఉండగా ఇందులో మన బంగారుపాళ్యానికి ముగ్గురికి డైరెక్ట్ పోస్టులు ఇవ్వడం జరిగింది చాలా సంతోషంగా అన్నారు. అలాగే వడ్డెర సంఘం డైరెక్టర్ మొగిలీశ్వర మాట్లాడుతూ. వడ్డెర కులస్తులకు ఏ ముఖ్యమంత్రి చేయని విధముగా ప్రత్యేక నిధులు ఇస్తున్నారని అన్నారు. ఈడిగ డైరెక్టర్ సంగం ఎల్లప్ప మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రములో మరెన్నో సంక్షేమ పథకంతో పాటు ప్రజల కోసం ఎన్నో పదకాలు చేపట్టిన ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ కే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ నరే సోమశేఖర్. ప్రకాష్ రెడ్డి. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కృపా సాగర్ రెడ్డి. సర్పంచులు సుబ్రహ్మణ్యం. శ్రీహరి. పరదేశి. మాజీ సర్పంచి ఎంబి కృష్ణమూర్తి. శేఖర్. మొగిలి సర్పంచి చంద్రశేఖర్ రెడ్డి. త్యాగరాజులు. కుమార్. మిధున యువసేన అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి. కొత్తపల్లి వైఎస్ఆర్ పార్టీ యువ నాయకుడు మహేంద్ర. వైయస్సార్ పార్టీ యూత్ అధ్యక్షులు జగదీష్. బంగారుపాలెం ఎంపీటీసీ టు ఉష వరదయ్య. నాగరాజా. పద్మ నాయుడు. రాము. పలు వైయస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎంజీఎం పాఠశాలలో యోగా డే



శ్రీకాళహస్తి, జూన్ 21, మనం న్యూస్: స్థానిక ఎంజీఎం పాఠశాలలో బుధవారం ఇంటర్నేషనల్ యోగ డే నిర్వహించారు. ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ కార్యక్రమంలో పాల్గొని పిల్లలతో పాటు యోగ అసానం వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యోగ చేయడం వల్ల పిల్లలకి, పెద్ద వాళ్ళకి వ్యక్తిత్వ వికాసం, దేహదారుఢ్య పెరుగుదలకు, మేధాశక్తికి ఎంతో దోహదపడుతుందని అయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంజీఎం ప్రధానోపాధ్యాయులు ముని రత్నం నాయుడు, యోగ ఉపాధ్యాయని సుజాత, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాకాల ఎంఇఓ-2 గా లింగయ్య నియామకం



పాకాల, జూన్ 21, మనం న్యూస్: పాకాల మండలానికి ఎంఇఓ 2 గా లింగయ్య నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఎంఇఓ బాబ్జి మాట్లాడుతూపాకాల మండలానికి యమ్.ఈ.ఓ.2 గా లింగయ్య గారు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.ప్రభుత్వం ప్రతి మండలా నికి ఇద్దరు యమ్.ఈ.ఓ.లను నియమించందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాకాల యన్.వి.యన్ పాఠశాల నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఇద్దరు ఉండడం వల్ల పాలనా సులభంగా ఉంటుందని అన్నారు.ఒక్కరు ఆఫీస్ పనులను చూసుకుంటే, ఒక్కరు అకడమిక్ పరంగా ఉంటారని అన్నారు. ఉపాద్యాయులు బాగా పని చేసి మండలానికి మంచి పేరు తేవాలని కోరారు. అదే విధంగా మండలానికి కొత్తగా వచ్చిన ఉపాద్యాయులను పరిచయం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,సి.ఆర్.పి.లు పాల్గొన్నారు.

## యోగాకు మించిన ఔషధం లేదు




కుప్పం, జూన్ 21, మనం న్యూస్ : యోగాకు మించిన ఔషధం లేదని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జింక లక్ష్మీనారా యణ పేర్కొన్నారు కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం బుధవారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగ శిక్షణకులు విజయలక్ష్మి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యోగా అనేది మన జీవన విధానమని యోగా చేయడం వల్ల శారీరక మరియు మానసిక రుగ్మతలు దూరమవుతాయని తెలిపారు ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ విద్యార్థులందరూ విద్యార్థి దశ నుండి యోగా మరియు ధ్యానం చేయడం నేర్చుకోవాలని సూచించారు అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రాధాన్యతను ఎన్ఎస్ఎస్ కు ఆర్డినేటర్ నారాయణమూర్తి తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ రామసుబ్బారెడ్డి అధ్యాపకులు రాజ్యలక్ష్మి డాక్టర్ మాధవి డాక్టర్ నాగరాజు తదితరులు హాజరయ్యారు.

## యోగా ద్వారా మానసిక శారీరక ఆరోగ్యం సాధ్యం





కుప్పం, జూన్ 21 మనం న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ విభాగం వారి సహకారంతో పలు కార్యక్రమాలు నిర్వహించారు. యోగా ద్వారా మానసిక శారీరక ఆరోగ్యం సాధ్యమవుతుందని కుప్పం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సుధారాణి అన్నారు ప్రస్తుత ఆధునిక సమాజంలో విద్యార్థుల యోగాను ఒక దిన చర్యగా అలవాల్చుకుంటే ఒత్తిడి నుండి ఉపశమనం పొంది అన్ని రంగాలలో రాణించగలుగుతారని కళాశాలపై చైర్మన్ సాగర్ రాజ్ తెలియజేశారు అనిమిగాయనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యోగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 2023 యోగా దినోత్సవం నేపథ్యమైన వసుదైక కుటుంబం నికి యోగాను ప్రజలలోకి తీసుకువెళ్లి ఉద్దేశంతో పెద్ద బంగానత్తం గ్రామం లోని వైద్యశాలలో మహిళలకు యోగ పై అవగాహన కల్పించారుకుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులకు యోగ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సాగర్ రాజ్ ప్రిన్సిపాల్ సుధారాణి అధ్యాపకులు మరియు విద్యార్థులు మరియు పిఆర్ఓ ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగ, సంగీత దినోత్సవాలు




తిరుపతి, జూన్ 21, మనం న్యూస్: అంతర్జాతీయ యోగ, సంగీత దినోత్సవం పురస్కరించుకొని రేణిగుంట మండలం కరకం బాడి నందుగల అమరరాజా విద్యాలయంలో అంతర్జాతీయ యోగ, సంగీత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయురాలు గ్లోరి దేవప్రియ మాట్లాడుతూ ప్రపంచ మంతా వసుదైవ కుటుంబకం అనే థీమ్ తో ఈ సంవత్సరం యోగ దినోత్సవం జరుపుకుంటుందని ప్రతిరోజు యోగ చేయడం, సంగీతం వినడం వలన ఒత్తిడికి గురి కాకుండా ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకునేం దుకు యోగ మెరుగైన సాధనమని యోగా వల్ల మనసు, శరీరం తేలికవుతాయని, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత చేకూరుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన యోగాసనాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉప ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైభవంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



రామసముద్రం, జూన్ 21, మనం న్యూస్: రామసముద్రం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రిన్సిపాల్, యన్.యస్.ఎస్ ప్రోగ్రాం ఆద్వర్యంలో అంతర్జాతీయ యోగా ఓం శాంతి ప్రతి నిధులు యోగా సనాలు, ,ధ్యానం చేయు విధానం, వాటి వలన ఉపయోగాలు, మానవ జాతి ఆరోగ్యకరంగా,శాంతి,నిత్య జీవితంలో విజయాలు సాధించ డానికి యోగ ఒకశక్తి, సాధనంగా ఉపయోగపడుతుందని ప్రిన్సిపాల్ మురళీధర్ తెలియజేశారు. ఇందులో యన్,యస్. యస్.అధికారి సత్య నారాయణ స్వామీ, బ్రహ్మకుమారి ప్రతినిధులు, అధ్యాపకులు నాగ రాజు, భవాని,రవీంద్ర, శివప్రసాద్, చిరంజీవి, దశరథ రామిరెడ్డి,దీప్తి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మంచి జీవనశైలికి యోగా ధ్యానం చాలా ప్రాముఖ్యం



శాంతిపురం, జూన్ 21, మనం న్యూస్: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా మండల సచివాలయ ఆవరణంలో యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో హేమమాలిని మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి యొక్క జీవన విధానంలో యోగాసనాలు,ధ్యానం చేయడం వలన మానసికంగానూ శారీరకంగానూ ఆరోగ్యంగా ఉంటా రని మానవజాతి ఆరోగ్యకరంగా,శాంతి,నిత్య జీవితం లో విజయాలు సాధించడానికి యోగ ఒకశక్తి, సాధనంగా ఉపయోగపడుతుందని తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ సిబ్బంది మరి యు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## గంగమ్మను దర్శించుకున్న కలవగుంట భరత్ రెడ్డి



తొట్టంబేడు, జూన్ 21, మనం న్యూస్ : శ్రీకాళహస్తి పట్టణంలోని పానగల్లు గంగమ్మ జాతరలో నేషనల్ కన్స్యూమర్ రైట్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి బుధవారం గంగమ్మ తల్లిని దర్శించుకున్నారు. కొమ్మిందల మురళీకృష్ణ యాదవ్ ఆయనకు ఘన స్వాగతం పలికి శేష వస్త్రంతో సత్కరించి అమ్మవారి దర్శనం ఏర్పాట్లు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న భరత రెడ్డి పానగల్లు ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్య క్రమంలో బాల యాదవ్, గోపాల్ యాదవ్, సురేంద్ర యాదవ్, సతీష్ యాదవ్, బన్నీ యాదవ్, వాసు యాదవ్, గణేష్, ఎతీష్ యాదవ్, మహేష్, రమేష్, లోకేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా వల్ల ఆరోగ్యం

పూతలపట్టు, జూన్ 21, మనం న్యూస్ : యోగా వల్ల ప్రతి ఒక్కరు ఆరోగ్యం ఉంటారని పూతలపట్టు ఎంపీడీవో గౌరీ అన్నారు. బుధవారం ప్రపంచ యోగ దినోత్సవం పురస్కరించుకొని ఎంపిడిఓ కార్యాలయంలో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గౌరీ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని మనిషి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలంటే తప్పనిసరిగా వ్యాయామాలు, యోగ ధ్యానం వంటి పద్ధతులను అనుసరించాలన్నారు. ఈ కార్యక్ర మంలో తాసిల్దార్ విజయభాస్కర్, ఏవో చంద్రశేఖర్. వైస్ ఎంపీపీ ద్వారక నాథరెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెవిన్యూ సమస్యలపై సత్వరమే స్పందించండి

- ఈ సదస్సులో అందిన ప్రతి అర్జీని వ్యక్తిగతంగా పర్యవేక్షణ
- అర్జీదారుని సమస్యకు నాణ్యమైన పరిష్కారం చూపండి
- రెవిన్యూ శాఖ ప్రతిష్టను పెంచండి
- కొత్తగా నియామకం అయిన వి ఆర్ ఓ లు శాఖకు సంబంధించిన పరిజ్ఞానాన్ని పెంచుకోండి
- జిల్లా జాయింట్ కలెక్టర్



పూతలపట్టు, జూన్ 21, మనం న్యూస్ : జిల్లాలో రెవిన్యూ సమ స్యల పరిష్కారంపై తహాశీల్దార్లు వెంటనే స్పందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు.బుధవారం రెవిన్యూ సదస్సుల నిర్వహణలో భాగంగా పూతలపట్టు నియోజకవర్గ పరిధిలోని మండలాలకు సంబంధించిన రెవిన్యూ సమస్యలపై పూతలపట్టు ఎంపిడిఓ కార్యాలయం నందు రెవెన్యూ సదస్సు జిల్లా జాయింట్ కలె క్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఇందులో భాగంగా ప్రజల నుండి అర్జీల ను స్వీకరించారు. అనంతరం జే సి మాట్లాడుతూ జిల్లాలో రెవిన్యూ సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవిన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని, ఈ సదస్సుల నిర్వహణలో భాగంగా మొదట కుప్పం నియోజకవర్గంలో సదస్సు నిర్వహించగా తరువాత పూతలపట్టు నందు నిర్వహించడం జరుగుతున్నదని, ఇలా ప్రతి బుధవారం ఒక నియోజకవర్గ మండల కేంద్రంలో సదస్సులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రెవి న్యూకు సంబంధించి కలెక్టరేట్లో కాని, తహాశీల్దార్ కార్యాలయంలో అంది న ప్రతి అర్జీపై పరిష్కరానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తహాశీల్దార్లను ఆదేశించారు. అందిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి తీసుకోవలసిన చర్యల పై దృష్టి పెట్టాలని, సమస్య పరిష్కారం కాని పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారునికి పూర్తి గా వివరించాలని తెలిపారు. తద్వారా రెవిన్యూ శాఖ యొక్క ప్రతిష్ట పెంచేలా అధికారులు, సిబ్బంది పని చేయాలని సూచించారు. కొత్తగా నియామకం కాబడిన విఆర్ఓలు, విఆర్ఏలు రెవిన్యూ శాఖకు సంబం ధించిన పూర్తి పరిజ్ఞానంను పెంచుకోవడానికి దృష్టి పెట్టాలని, రెవిన్యూ రికార్డుల నిర్వహణ సంబంధిత అంశాలకు సంబంధించిన నమోదు తది తర అంశాల పై అవగాహన పెంచుకోవడం ద్వారా సమస్యల పరి ష్కారానికి మార్గం సుగమం అవుతుందన్నారు. ఈ రెవిన్యూ సదస్సు నందు చిత్తూరు ఆర్డిఓ రేణుక, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి పూత లపట్టు యాదమరి తవణంపల్లి ఐరాల బంగారుపాలెం తాసిల్దార్లు విజయభాస్కర్ చిట్టిబాబు గుణశేఖర్ రెడ్డి సుశీలమ్మ, బిన్ రాజ్ ఎంపీడీవో గౌరీ తదితరులు పాల్గొన్నారు. వీరితోపాటు వైసీపీ సీనియర్ నాయకులు తలపల్లి బాబు రెడ్డి రాజారత్నం రెడ్డి కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి వైస్ ఎంపీపీ ద్వారక నాగిరెడ్డి సర్పంచ్ మాస్తామని, సర్వేయర్లు, ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతే మంచి ఆరోగ్యం

- అంతర్జాతీయ యోగా దినోత్సవం

రేణిగుంట, జూన్ 21, మనం న్యూస్: యోగా వల్ల కలిగే శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ప్రయోజనాల గురించి చైతన్యం కలిగించడమే అంతర్జాతీయ యోగా దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం అని పంచాయతీ కార్యదర్శిపి. రమణకుమార్, ఎం.పి.హెచ్.ఈ.ఓ రామకృష్ణ తెలి పారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గురువరాజు పల్లి సచివాలయం నందు యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. యోగా అనే పదం సంస్క ృతం యజ అనే దాని నుండి వచ్చింది. యజ అంటే చేరడం లేదా ఏకం చేయడం అని అర్థం. శరీరం, మనసును ఏకం చేయడమే యోగాలోని పరమార్థం. దాదాపు 500 ఏళ్ల చరిత్ర కలిగిన యోగాశాస్త్రం ప్రపంచానికి భారతీయులు అందించిన అద్భుతమైన కానుక. శాంతి కోసం యోగా అనే నినాదంతో ఆ ఏడాది యోగా దినోత్సవం నిర్వహిస్తున్నారు. జూన్ 21 ఉత్తరార్ధగోళంలో అత్యధికంగా పగటి సమయం ఉన్న రోజు. అందుకే ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో దీనికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. అందుకే ఈ రోజునే అంతర్జాతీయ యోగా దినోత్సవంగా నిర్వహించు కోవాలని ఐక్యరాజ్య సమితి సాధారణ సభలో ప్రధాని నరేంద్ర మోడీ 2014 ప్రతిపాదించారని తెలిపారు. దీని ద్వారారక్తపోటు తగ్గించడానికి యోగా ఎంతగానేఉపయోగిపడుతుంది. క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల శరీరం అంతట కూడా రక్తప్రసరణ బాగా జరుగుతుంది. ఇందువల్ల ప్రాణవాయువు కలిగిన రక్తం శరీరంలో అన్ని అవయవాలకు బాగా అందుతుంది. దీంతో రక్తపోటు అనేది తగ్గుతుంది. ఒత్తిడి వల్ల కలిగే రక్తపోటుని కూడా యోగా తగ్గిస్తుంది. యోగా చేసే ముందు ఓ గ్లాసు నీళ్లు త్రాగడం చాలా మంచిది. ముందుగా శ్వాస ప్రక్రియలు, ప్రాణాయామంతో శ్వాసపై ధ్యాస పెట్టండి. మనం వ్యాయామం చేసేటప్పుడు వార్మప్ ఎలాగో ఈ యోగలో ఈ ప్రాణాయామాలు అలాంటివే. ఇలా చేయడం వల్ల అసనాలన్ని అలుపులేకుండా చేయ వచ్చు. మనసును దృడంగా మార్చ డంలోనూ, ఒత్తిడిని నివారించ డంలోనూ, మోకాళ్ల నొప్పులను దూరం చేయడంలోనూ, మెదడు పనితీరును మెరుగు పరచడంలోనూ ఇలా ఎన్నో విధాలుగా యోగా ఉపయోగపడుతుంది. అందుకే రోజుకు కనీసం ఇరవై నిమిషాలైనా యోగా చేస్తే ఆరోగ్యంగా, ఫిట్ గా ఉండవచ్చు. మన శరీరంలో అతి ముఖ్యమైన సున్నితమైన భాగాలలో గుండె ఒకటి. ఈ మధ్యకాలంలో జీవనశైలిలో మార్పులు, చెడు ఆహార అలవాట్లు, ఒత్తిడి, నిద్రలేమి, వాతావరణ కాలుష్యం కారణంగా చాలా మంది గుండె సమస్యలతో బాధపడుతున్నారు. యువకులలో సైతం హార్ట్ ఫెయిల్యూర్ బారిన పడుతున్నారు. కాబట్టి సరైన వ్యాయామం, విశ్రాంతితో పాటు మంచి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటే గుండెను ఆరోగ్యంగా ఉండవచ్చు. గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి యోగాసనాలు సహాయపడు తాయి. వీరభద్రాసనం, శీర్షాసనం, హలాసనం, భెజంగాసనం లాంటి ఆసనాలు చేయడం ద్వారా గుండె సమస్యలకు దూరంగా ఉండవచ్చు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి శైలజ, ఏఎన్ఎం, జ్యోతి రాణి ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.



## మధుసూదన్ రెడ్డి ఆదర్శ ప్రాయుడు



పూతలపట్టు , జూన్ 21, మనం న్యూస్ : తిమ్మిరెడ్డి పల్లి ఎంపీపీ పాఠశాల పని చేస్తున్న మధుసూదన్ రెడ్డి పులిచర్ల మండలం కావేటి గారి పల్లె ఉన్నత పాఠశాలకు ప్రమోషన్ పై వెళ్ళాడు. జడ్పీ హైస్కూల్ తలుపుల పల్లెలో బుధవారం ఆయన కు ఆత్మీయ సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఎంఈఓ కృష్ణారెడ్డి మాట్లాడుతూ మధుసూదన్ రెడ్డి ఆదర్శ ప్రాయుడని నిత్యము విద్యార్థులపైనే శ్రద్ధ చూపించేవాడని ఆయ న్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. జిల్లా మండల ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సర్పంచులు సుధారాణి చిట్టెమ్మ జడ్పిటిసి దేవిక ఎంఈఓ 2 కోటేశ్వరరావు యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్ నాయుడు యుటిఎఫ్ కన్వీనర్ రెడ్డప్ప నాయుడు. ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాదముని. సిఆర్సి జాయింట్ సెక్రటరీ రవీంద్రన్. హెచ్ఎం పట్టాభి నాయుడు. విద్యా విహార్ కరస్పాం డెంట్ రమణ. మండల యూటీఎఫ్ అధ్యక్షులు చంద్ర. సిపిఎస్ కన్వీనర్ ఎస్పీ బాషా ప్రధాన కార్యదర్శి నాగరాజు.మాజీ సర్పం చ్ చంగల్ రెడ్డి.. ఉప సర్పంచ్ రెడ్డిపరెడ్డి. ఉపాధ్యాయులు విజయ. సిద్ధయ్య. గిరి. యోగి. వడివేలు పాల్గొన్నారు.

## ద్రావిడ విశ్వవిద్యాలయంలో యోగా దినోత్సవ కార్యక్రమం



కుప్పం, జూన్ 21, మనం న్యూస్ : ద్రావిడ విశ్వవిద్యాలయం యోగ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ ఆచార్య ఎన్ సుశీల ఆధ్వర్యంలో వర్సిటీ ఏమేనో అతిథి గృహంలో 9 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ, విశిష్ట అతిథిగా వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఏకే వేణుగోపాల్ రెడ్డి, ప్రత్యేక వక్తగా వర్సిటీ ఎగ్జామ్స్ డీన్ ఆచార్య అరవింద్ కుమార్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆచార్య తమ్ముల రామకృష్ణ మాట్లాడుతూ... యోగాభ్యాసంలో శ్వాసను బ్యాలె న్సింగ్ చేయడానికి ఆసనాలు మెదడు యొక్క రెండు వైపులా సమతు ల్యం చేస్తాయని.. నొప్పిని తగ్గిస్తుందని అన్నారు. యోగా చేయడం వల్ల బలపడటమే కాకుండా వెన్నునొప్పి, నడుము నొప్పుల నుంచి ఉపశమ నం లభిస్తుందని అన్నారు. మనం చేసే ప్రతి పనిలోనూ యోగాసనాలు ఉంటాయని.. ప్రస్తుతం సమాజంలో డబ్బు వెనుక పరిగెడుతూ అనా రోగ్యాలకు గురవుతున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ యోగా భ్యాసం చేయాల్సిన అవసరం ఎంతైనా ఏర్పడిందని అన్నారు. మానవ జీవన శైలిలో ప్రతిరోజు ఒక గంట పాటు యోగ అభ్యాసం చేసేందుకు కేటా యించాలని సూచించారు. ఆచార్య అరవింద్ కుమార్ మాట్లాడుతూ... శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి యోగా ఒక గొప్ప మార్గమని యోగా చేయడం వల్ల మీ మనస్సు, శరీరం రెండింటినీ ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని అన్నారు. రోజువారీ యోగా ఒత్తిడిని తగ్గిస్తుందని... అంతర్గత రక్త ప్రసరణను మెరుగుపరుస్తుందని అన్నారు. అధోముఖ శ్వానాసనం, ప్రసారిత పదోత్తనాసనం, ఉత్తానాసనం, జానుశీర్షాసనం, పశ్చిమోత్తాసనం, మత్స్యేంద్రాసనం, ఊర్ధ్వముఖ శ్వనాసనం, సేతుబంధ, మాతు శ్వాసనాళం వంటి ఆసనాలపై అవగాహన కల్పించారు. అంత ర్జాతీయ యోగ దినోత్సవము ప్రతి సంవత్సరం జూన్ 21 న జరుపు కుంటారని.. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినో త్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారని అన్నారు. ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇచ్చారు. భద్రతా కమిషన్లో శాశ్వత సభ్యులుగా ఉన్న అమెరికా , ఇంగ్లాండ్ , చైనా , ఫ్రాన్స్ , రష్యా వంటి దేశాలు కూడా ఈ తీర్మానానికి సహ ప్రతినిధులు.. విస్తృతమైన చర్చల తరువాత డిసెంబర్ 2014లో ఆమోదించబడిందని.. 2015 జూన్ 21 న, మొదటి అంత ర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారని అన్నారు. ఆచార్య ఎన్ సుశీల వర్సిటీలో యోగా స్టడీస్ లో పనిచేస్తున్న యోగా చార్య గోపీనాథ్ మరణం పట్ల రెండు నిమిషాలు మౌనం పాటిం చాలని కోరారు. అదేవిధంగా వర్సిటీలో యోగా స్టడీస్ ద్వారా విద్య నభ్యసిస్తున్న విద్యార్థుల గురించి, యోగ స్టడీ సెంటర్ విభాగం గురించి వివరించారు. అనంతరం యోగ ఇన్స్ట్రక్టర్ గణేష్ ఆధ్వర్యంలో విద్యా ర్థులు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి యోగాసనాలు వేసి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ బోధన బోధ నేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు కస్తూరిబా పాఠశాల విద్యార్థిని విద్యార్థులుపి ఆర్ ఓ దుర్గ ప్రవీణ్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య సేవలను ప్రజలందు సద్వినియోగం చేసుకోండి



చంద్రగిరి, జూన్ 21, మనం న్యూస్ : చంద్రగిరి మండలం పనపాకం పంచాయతీలోని పనపాకం హైస్కూల్, స్థానిక శాసన సభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ల ఆధ్వర్యంలో మెగా ఉచిత మెడికల్ క్యాంప్ మూడవ రోజు నిర్వహించారు. అందులో భాగంగా బుధవారం ఉదయం స్థానిక నాయకులు పనపాకంలో మెడికల్ క్యాంపులను సందర్శించారు.ఈ సందర్భంగా మెడికల్ క్యాంపుకు వచ్చిన ప్రజలను,వైద్య సిబ్బందిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నియోజక వర్గంలోని ప్రజలందరి ఆరోగ్యమే లక్ష్యం గా నియోజకవర్గ వ్యాప్తంగా మెడికల్ క్యాంపులను యంఎల్ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలందరూ ఈ మెడికల్ క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలన్నారు.అందుకే రూ2,950 విలువ చేసే వైద్య పరీక్షలను ఉచితంగా చేపడుతున్నారని అన్నారు. సుమారు 25 రకాల వైద్య పరీక్షలను చేయించడంతో పాటు వారి ఆరోగ్య వివరాలను గోప్యంగా సంబంధిత వ్యక్తికి సీల్ కవర్లలో అందజేయనున్నట్టు వెల్లడించారు. గ్రామాలలోని ప్రతి ఒక్కరూ వైద్య శిబిరానికి వచ్చి వైద్య సదుపాయాలను పొందాలని వారన్నారు.ఈసీజీ,రక్త పరీక్షలను, ప్రతి ఒక్క వ్యక్తి చేయించు కోవాలని తద్వారా ఆరోగ్యంగా ఉండాలని కోరా రు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ వెంకటరత్నం, పార్టీ నాయకులు, జూపార్కు డైరెక్టర్ మణి యాదవ్,పానేటి చెంగల్రాయులు, సి హెచ్ రెడ్డెప్ప, కసాగోపాల్,గేనే నాగభూ షణం, డిచెంగల్రాయులు,కత్తి మాతయ్య, పంచాయతీ కార్య దర్శి శిరీష, విఆర్వో శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది నాగ సుధారాని, లావణ్య, ప్రియాంక, రఘు, మాదవి, చేతు మాదవి, యంఎల్ఏకార్యాలయం పిఆర్ఓలు లోకేష్ రెడ్డి, గిరి బాబు, విఆర్ఏ బాలసుబ్రహ్మణ్యం, వాలంటీర్లు పాల్గొన్నారు.

## కోమలమ్మ సత్రంలోకి శ్రీనివాస కల్యాణం ప్రాజెక్ట్





- శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కార్యాలయాన్ని ప్రారంభించిన జేఈఓ సదా భార్గవి

తిరుపతి(టీటీడీ), జూన్ 21, మనం న్యూస్ : తిరుపతి శ్వేత భవనంలోని టీటీడీ శ్రీనివాస కల్యాణం , వైభోత్సవాల ప్రాజెక్ట్ కార్యాల యాన్ని కోమలమ్మ సత్రం ప్రాంగణంలోకి మార్చారు. బుధవారం జేఈవో సదాభార్గవి కోమలమ్మ సత్రంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి కార్యాల యాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జేఈఓ మాట్లాడుతూ, టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డి, ఈవో ఎవి ధర్మారెడ్డి సూచనల మేరకు 1.5 ఎకరాల విస్తీర్ణంలోని కోమలమ్మ సత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం కల్పించేందుకు శ్రీ శ్రీనివాస కల్యాణం ప్రాజెక్ట్ లోని స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఇక్కడ ఉంచి నిత్య పూజ, కైంకర్యాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. దేశం నలుమూలల నిర్వహించే శ్రీవారి కల్యాణం, వైభోత్సవాలకు ఇక్కడి నుండే ఉత్సవర్లను తీసుకు వెళ్ళనున్నట్లు చెప్పారు. తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలలో పంచమి తీర్థం రోజున శ్రీవారి ఆలయం నుండి అమ్మవారికి తీసుకువచ్చే సారెను కోమలమ్మ సత్రంలో ఉంచి పూజలు నిర్వహి స్తారన్నారు. దాస సాహిత్య ప్రాజెక్ట్, అన్నమాచార్య ప్రాజెక్ట్ ల ద్వారా ఈ సత్రంలో ఆధ్యాత్మిక, భక్తి సంగీత, ప్రవచన కార్యక్ర మాలు నిర్వహించనున్నట్లు జేఈవో వివరించారు. భక్తులు ఈ ప్రాంగణంలో పూజలు నిర్వహించి స్వామి అమ్మవార్ల అనుగ్రహా నికి పాత్రులు కావాలన్నారు. ఈ పూజా కార్యక్రమంలో దాస సాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేకాధికారి ఆనంద తీర్థా చార్యులు, విజివో మనోహర్, డిపిపి ప్రోగ్రామింగ్ ఆఫీసర్ రాజగోపాల రావు, డిపిపి కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసులు, శ్వేత డైరెక్టర్ ప్రశాంతి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బనవాసి నర్సరీ మరింతగా అభివృద్ధి చేస్తాం

- పిల్లలను బాగా చదివించండి
- ఉపాధి హామీ కూలీలకు సూచించిన జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

కర్నూలు, జూన్ 21, మనం న్యూస్ : బనవాసి నర్సరీని మరింతగా అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. బుధవారం గోనెగండ్ల మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను, ఎమ్మిగనూరు మండలం బనవాసి సెంట్రల్ నర్సరీనీ, పశుసంవర్ధక పాలిటెక్నిక్ కళాశాలను, ఘనీకత వీర్య ఆబోతు కేంద్రాలను జిల్లా కలెక్టర్ డా.జి.సజన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా గోనెగండ్ల మండల కేంద్రంలోని జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలిస్తూ అక్కడ ఉన్న ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ మీరు రోజు ఏ సమయానికి వస్తున్నారు, మీకు త్రాగు నీరు, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తున్నారా లేదా అని కూలీలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఉదయం 6 గంటలకు పనులకు వస్తున్నామని పనులు చేస్తున్న సమయంలో త్రాగునీరు, మజ్జిగ ప్యాకెట్లు అందిస్తున్నారని కూలీలు కలెక్టర్ కి వివరించారు. కలెక్టర్ ముఖ్యంగా అక్కడ ఉన్న మహిళ కార్మికులతో మాటాడుతూ మీ పిల్లలను బాగా చదివించాలని, చిన్న వయసులోనే బాల్య వివాహాలు చేయవద్దని వారికి సూచించారు.. రాష్ట్ర ప్రభుత్వం నాడు నేడు కింద ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు తీర్చిదిద్దుతుందని మీ





పిల్లలను పాఠశాలలకు పంపించి వారిని బాగా చదివించి వారి యొక్క బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. అనంతరం ఉపాధి కార్మికుల కొరకు ఏర్పాటు చేసిన మెడికల్ కిట్లను పరిశీలించి, ఉపాధి కార్మికులకు మజ్జిగ ప్యాకెట్లను అందచేశారు. మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా సెంట్రల్ నర్సరీని రాష్ట్రంలోనే ఎన్ఆర్ ఈజిఎస్ కింద బాగా అభివద్ధి చేసిన నర్సరీ అని పేర్కొన్నారు. ఈ నర్సరీలో మామిడి, సపోటా లాంటి ఉద్యాన పంటలకు సంబంధించిన మొక్కలను పెంచుతున్నారని తద్వారా జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా తీర్చి దిద్దేందుకు వీలవుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. అలాగే ఇక్కడ పెంచుతున్న మొక్కలను అటవీ శాఖ అధికారులకు, విద్యా సంస్థలకు, కార్యాలయాలకు, రైతులకు అవసరం మేరకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ నర్సరీ ఒక విజ్ఞాన కేంద్రంగా కూడా రైతులకు ఉపయోగపడేలా ఉందని కలెక్టర్ తెలిపారు. ఫారం పాండ్స్ ఎలా ఏర్పాటు చేయాలి, నీటిని సమర్థవంతంగా ఎలా వాడుకోవాలి, ఏ విధమైన పంటలు కలిపి పండించవచ్చు అనే విషయాలను నర్సరీ ద్వారా తెలుసుకునేలా ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నర్సరీని మరింతగా రైతులకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతామని కలెక్టర్ తెలిపారు. నర్సరీ లో రెండు బోర్లు ఉన్నాయని ఇంకా అదనంగా మూడు ఫారం పాండ్స్ ఏర్పాటు చేశారని, వీటి వల్ల భూసాంద్రత కూడా పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఇటువంటి నర్సరీలు జిల్లాలో బనవాసి, ఆలూరు, కాల్వబుగ్గ నందు ఉన్నాయని అందులో వివిధ రకాల మొక్కలు, పండ్ల చెట్ల పెంపకం చేపడుతున్నామని, ఈ నర్సరీ నందు ఎక్కువ శాతం మునగ, కానుగ తదితర చెట్లు పెంచుతున్నామని డ్వామా పిడి కలెక్టర్ కి వివరించారు. ఈ నర్సరీ నందు కూరగాయల పెంపకం కూడా చేపట్టామని అయితే కొంత జింకల బెడద ఉందని అందుకుగాను ఫెన్సింగ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, ఇక్కడ పనిచేస్తున్న వారి కోసం ఒక గది, వాష్ రూమ్స్ కూడా ఏర్పాటు చేస్తే బాగుంటుందని డ్వామా పిడి కలెక్టర్ దష్టికి తీసుకొని రాగా అందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం నర్సరీ నందు కలెక్టర్ మామిడి మొక్కను, ఆదోని సబ్ కలెక్టర్ టెంకాయ మొక్కను నాటారు. ఎమ్మిగనూరు మండలం బనవాసిలోని శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పశుసంవర్ధక పాలిటెక్నిక్ కళాశాల నందు తరగతి గదులను, ప్రయోగశాలలను, ప్రిన్సిపల్ గదిని పరిశీలించారు. అక్కడే ఉన్న పశుసంవర్ధక పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినులు కళాశాలకు ప్రహరీ గోడ ఏర్పాటు చేయించాలని, కళాశాల బయట బస్ షెల్టర్ ఏర్పాటు చేయించాలని కలెక్టర్ ని కోరగా అందుకు తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. తదనంతరం పశుగణాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఘనీకత వీర్య ఆబోతు కేంద్రంలోని ఎద్దులను పరిశీలించారు వాటి నుండి వీర్యం తీసే ప్రక్రియను, తద్వారా వచ్చే తుది ఉత్పత్తి స్టోర్ యూనిట్ గురించి పశుసంవర్ధక శాఖ అధికారి కలెక్టర్ కి వివరించారు. కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డ్వామా పీడీ అమర్నాథ్ రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డా.రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## అంతర్జాతీయ యోగా దినోత్సవం



డోన్, జూన్ 21, (మనం న్యూస్) : డోన్ పట్టణం, పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపాధ్యాయులు పద్మావతమ్మ అధ్యక్షతన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రవీంద్ర శర్మ, విద్యార్థులకు యోగా ఆసనాలు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా జీవితంలో ఒక భాగం కావాలన్నారు. మన శరీరం ఒత్తిడికి గురి కాకుండా ఉండడం కోసం, మనశ్శాంతి కోసం, శారీరకంగా ఎదుగుదల కోసం, ఆరోగ్యంగా జీవించడానికి యోగాసనాలు ఎంతో ఉపయోగపడతాయని సీనియర్ ఉపాధ్యాయులు వెంకట సుబ్బారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శివప్రసాద్, వెంకటరమణ,ఎన్.ఎస్.బాబు, వెంకట లక్ష్మీ, అనంత శ్రీనివాసులు, రాధ, అల్లిపిర, భూ కాంత్ రెడ్డి, మద్దిలేటి, సుబ్బరాయుడు, మధుసూదన్ రెడ్డి, సుభాన్, శివన్న, ఆదినారాయణ, సురేష్, లీలావతమ్మ, సంజీవరెడ్డి, రమేష్, దేవేంద్రప్ప, భాను ప్రకాశ్ రెడ్డి, భారతి, లక్ష్మీ ప్రభావతి, హుస్సేన్ భాను, ప్రసాద్, శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, మునిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో మానసిక వ్యాధులు నయం - ఎస్పీ



నంద్యాల ప్రతినిధి, జూన్ 21, మనం న్యూస్ : నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వెంకట రాముడు, ఏఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహిచారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వెంకట రాముడు, అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, డిఎస్పి రంగముని, అల్లా ఉద్దీన్ సిబ్బందికి యోగా గురించి వివరిస్తూ వివిద యోగా ఆసనాలు చేపిస్తూ వాటివలన కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ. కె.రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం అందించిన అద్భుతాల్లో యోగా ఒకటి. మనిషి మానసిక, శారీరక ప్రశాంతతకు, ఆరోగ్యానికి యోగా ఎంతగానో దోహదం చేస్తుంది. కాబట్టే ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు యోగాను ప్రతి సంవత్సరం జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవంగా పాటిస్తున్నాయి. శారీరక, మానసిక వ్యాధులను నయం చేసుకోవచ్చని ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, మన మనస్సును, ఆత్మను, శరీరాన్ని ఏకం చేసే ప్రక్రియ సాధనయే యోగా, యోగా అనేది మారుతున్న మనస్సు యొక్క స్థితిని నిశ్చలంగా ఉంచడం పతంజలి మహర్షి ప్రపంచ మానవాళికి అందించిన అపురూపమైన వైద్యకానుక యోగా అని తెలిపింది.ప్రతిరోజూ మీ దైనందిన జీవితంలో యోగను అలవర్చుకొని ఆరోగ్యవంతులై ఉండాలని సిబ్బంది యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ప్రతి రోజు యోగాతో పాటు వ్యాయామాలు చేస్తూ ఆరోగ్యంగా ఉంటూ మీకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని నంద్యాల జిల్లా ఎస్పీ సిబ్బందికి తెలియజేశారు.ఈ కార్యాక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ వెంకటరాముడు, అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, డిఎస్పి రంగముని, సుధాకర్, స్పెషల్ పార్టీ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్న ఆణిముత్యాలు - విద్యార్థులకు ప్రోత్సాహకాలు



హోళగుంద, జూన్ 21, మనం న్యూస్: హోళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రథమ బహుమతి రూ.3000 వెంకట్ లక్ష్మి, ద్వితీయ బహుమతి రూ. 2000 మేఘన, మూడవ బహుమతి 1000 రూపాయలు పక్కీరమ్మ అనే విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ రెడ్డి, యువ నేత యస్ కె గిరి, చైర్మన్ రంగస్వామి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానం చేశారు. సర్టిఫికెట్, మెడల్ అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శంకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అందరు కష్ట పడి కాదు ఇష్ట పడి చదవాలి అని, దేశంలో ఎక్కడా లేనివిధంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగనన్న పరిపాలనలో కార్పొరేట్ స్కూల్ లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఏర్పడినాయి అని అన్నారు. అదేవిధంగా విద్యార్థులకు అమ్మఒడి, విద్యా కానుక ఇస్తూ, పేద విద్యార్థులు కూడా కార్పొరేట్ స్థాయిలో ఇంగ్లీష్ మీడియం చదువుకోవాలని తగిన ఏర్పాట్లు చేశారని అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు కబీర్ ,వెంకటేష్, జీలన్ బాషా, శ్రీవాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లె విద్యార్థులకు నిచ్చల్ చేయూత



జూపాడు బంగ్లా, జూన్ 21, (మనం న్యూస్) : మండల పరిధిలోని పారుమంచాల జిల్లా పరిషత్ పాఠశాలలో 25 లక్షలు విలువైన ఫిజిక్స్ కెమిస్ట్రీ బయాలజీ మ్యాథమెటిక్స్ ల్యాబులు ఏర్పాటు, 6 నుండి పదవ తరగతి వరకు విద్యార్థులకు నాణ్యమైన ఐఐటి పుస్తకాలను తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ధర్మారెడ్డి ఆధ్వర్యంలో నిచ్చల్ నారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ నిశ్చల్ ఈవో ధర్మారెడ్డి ఉచితంగా పంపిణీ చేశారు . భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు ఇంకా చేస్తామన్నారు. నిశ్చల్ విద్యార్థులకు ఆయన ఏవిధంగా ఇంత స్థాయికి ఎదిగారో విద్యార్థులు ఎలా పైకి రావాలో వివరించారు. కార్యక్రమంలో నిశ్చల్ నారాయణ తండ్రి మాజీ టీటీడీ డైరెక్టర్ నాగేశ్వరరావు ఆయన సతీమణి పద్మావతి పిఆర్‌డి ఈ ఈదుల నారాయణరెడ్డి ఆర్టీసీ నంద్యాల జిల్లా ఆర్ఎం శ్రీనివాసులు శ్రీనివాసరెడ్డి తర్తూర్ సర్పంచ్ నాగిరెడ్డి హేమ శేఖర్ రెడ్డి దేవ సహాయం పాఠశాల హెచ్ఎం ఎం శ్రీనివాసులు ఉపాధ్యాయులు లక్ష్మన్న కష్ణయ్య మద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌బీఐ క్విజ్ పోటీలు నిర్వహించిన ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ సుచీంద్రబాబు




డోన్, జూన్ 21, (మనం న్యూస్) : డోన్ పట్టణం పాతపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ప్రధానోపా.ధ్యాయులు పద్మావతమ్మ అధ్యక్షతన డోన్ మండలం నందలి ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఆర్బీఐ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా హాజరైన డోన్ స్టేట్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ సుచీంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థులలో సజనాత్మక పెంపొందించే పరిజ్ఞానం పెంచడం కోసం, బ్యాంకింగ్ పై అవగాహన కల్పించడం కోసం ఈ పరీక్ష ఉపయోగపడుతుందన్నారు. సీనియర్ ఉపాధ్యాయులు వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో చదువుతోపాటు జనరల్ నాలెడ్జ్ పెంచుకోవాలన్నారు. జరిగిన ప్రోగ్రాం లో మోడల్ స్కూల్ విద్యార్థులు రాజేశ్వరి, జోగీశ్వర్ ప్రథమ స్థానంలో, చిన్న మల్కాపురం విద్యార్థులు రోహిత్, స్ఫూర్తి ద్వితీయ స్థానంలో, డోన్ బాలికల పాఠశాల విద్యార్థులు భవితశ్రీ, రేష్మ తతీయ స్థానంలో నిలిచారన్నారు. వీరికి వరుసగా ఇద్దరికీ కలిపి రూ.50 00, 4000, 3000 వారి బ్యాంకు ఖాతా నందు జమచేస్తామని మేనేజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శివప్రసాద్, రాజేశ్వరి, అశోక్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆదోనిలో ఎయిడెడ్ హైస్కూళ్లు మూసివేతకు సిద్ధం

- టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె క్రిష్ణమ్మా, మాదిరే భాస్కర్ రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప
- సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం

ఆదోని, జూన్ 21, మనం న్యూస్ : ఆదోని నియోజకవర్గం లోని ఆదోని మున్సిపాలిటీ పరిధిలో 42 వార్డులకు గాను ప్రభుత్వ హైస్కూల్లో ఇప్పటివరకు ప్రభుత్వ మూసివేతకు సిద్ధమైన ప్రముఖ ఎల్లే మల్లేశప్ప కన్నడ హై స్కూల్ మూసివేత దిశగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెప్పడం ఒకటి చేయడం. మరొకటి అన్ని ఆదోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆదోని తెలుగుదేశం పార్టీ మాజీ ఇంచార్జ్ గుడిసె క్రిష్ణమ్మ మాదిరే భాస్కర్ రెడ్డి టీడీపీ నేతలు ఆరోపించారు. అనంతరం టీడీపీ నాయకులు మాట్టాడుతూ ప్రస్తుతం ఆదోని మున్సిపాలిటీ పరిధిలో 42 వార్డులకు ఆదోని మునిసిపల్ హై స్కూల్ ఆర్ ఆర్ కాలనీ హై స్కూల్ మసూదియా ఉర్దూ హై స్కూల్ అంబర్పేట్ బాలికల హై స్కూల్ బాలికల ఘర్ష హై స్కూల్ హై ఆర్ సి ఎం హై స్కూల్, క్రాంతి నగర్ నిర్వహిస్తున్న



హైస్కూల్ ఇవి దాదాపుగా ఆదోని మున్సిపాలిటీలో దాదాపుగా రెండు లక్షల కుటుంబాలకు గాను మూడు హై స్కూల్స్ మాత్రమే నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చినాక ఎయిడెడ్ స్కూల్లో ఎనిమిది స్కూల్ బంద్ కావడంతో పట్టణంలో చదువు కునే పిల్లలకు సీట్లు దొరక్క పోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు ఆందోళనలో ఉన్నారు ఆదోని పట్టణం నందు ముస్లిమ్స్ మైనార్టీ విద్యార్థి విద్యార్థులకు మసూదియా హై స్కూలు ఉర్దూ అండర్ పేట్ బాలి బాలికల హైస్కూల్ మాత్రమే నిర్వహిస్తున్నారు ఇవి కూడా ఆదోని పట్టణమందు మైనార్టీ చదవడానికి ఆసక్తిగా ఉన్న హైస్కూల్లో పోవడానికి దూరం అయితుంది వారి తల్లిదండ్రులు కూడా చదివించడానికి ఇష్టపడడం లేదు. ఆదోని పట్టణంలో భాగంగానే మిగతా ఎస్టీ, బీసీ ఓసి విద్యార్థు ఆదోని నడిబొడ్డున ఉన్నటువంటి మున్సిపల్ హై స్కూల్, నెహ్రూ మెమోరియల్ హై స్కూల్ ఎటు తిరిగి చూసిన ఐదు కిలోమీటర్ల దగ్గర వరకు ఉన్నది పర్వతా



పురము, రాయనగరు, అమరావతి నగర్, టీజీఎల్ కాలనీ, హనుమాన్ నగర్, కిల్చిన్పేట్, వాల్మీకి నగర్, గొలిపేట్, కుమ్మర వీధి ఆదోని పట్టణముంది ఎటు చూసినా కూడా విద్యార్థులు చదవడానికి ఆసక్తిగా ఉన్న పదవ తరగతి హైస్కూల్లో మూతపడడంతో కొంతమంది విద్యార్థులు స్కూల్ నుంచి డ్రాప్ అవుట్ అవుతున్నారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం చేస్తున్నటువంటి నాడు నేడు అనే పేరుతో విద్యార్థులకు మంచి చదువు అన్నాడు ఆదోనిలో మంచి జరగడం లేదు చెడుగా జరుగుతున్నది మరి ప్రస్తుత ఎమ్మెల్యే, ప్రభుత్వ ఉన్నతాధికారులు విద్యార్థులు చదువులు పట్టించుకోని మరి ఎమ్మెల్యే కూడా విద్యార్థుల సమస్యలు పట్టించుకోని ఆదోని ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, ఆదోనిలో నాడు నేడు స్కూల్ నాడు ఉన్న స్కూల్లో నేడు మూసేస్తున్నారు మీ ప్రభుత్వ హయాంలో విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న వైసీ ప్రభుత్వం ఆదోని మున్సిపాలిటీ నందు దాదాపుగా 100 సంవత్సరాలుగా పైబడిన స్కూల్ ఉన్నాయి. ప్రభుత్వం అధీనం లో ఎయిడెడ్ స్కూల్స్ నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా ఆదోని పట్టణం నందు 2020 నుండి 2023 వరకు ఇప్పటివరకు స్కూల్ భాగంగా ఆదోని పట్టణం నందు మూతపడిన స్కూలు, వీర సేవ కన్నడ స్కూల్, ఆల గంగమ్మ స్కూలు, మిఠాయి చెన్న బసప్ప స్కూల్, పొట్టి శ్రీరాములు స్కూలు, రాయ మిల్స్ హై స్కూల్, టి జి ఎల్ హై స్కూల్, జీవేశ్వర హై స్కూల్, వై ఎన్ కే హై స్కూల్, మూతపడినవి స్కూల్ ఇవి ఇన్ని స్కూలు బంద్ కావడంతో ఆదోని పట్టణంలో చదువుతున్న విద్యార్థులకు విద్యార్థులకు సీట్లు కొరకు దాదాపుగా ఆదోని పట్టణం నందు ఐదు కిలోమీటర్లు నాలుగు కిలోమీటర్ల నుంచి రావడానికి ఇబ్బందిగా ఉన్నది ప్రస్తుతం ఆదోని నడిబొట్టు నందు ఉన్నటువంటి మున్సిపల్ హై స్కూల్, నెహ్రూ మెమోరియల్ హై స్కూల్ నందు విద్యార్థులు విద్యార్థినిలు సీట్ల కోసం గత 15 రోజుల నుండి విద్యార్థి తల్లిదండ్రులు స్కూల్లో చుట్టూ ప్రదక్షిణ చేస్తున్న సీట్లు కొరకు తిరిగి అలసిపోయి విద్యార్థులకు మానేపించడం అని మంచిదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కారుమచప్ప, నారాయణపురం షేక్షవలి, వాల్మీకి రాముడు, శివయ్య స్వామి, సాధిక్ వలి టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య కేంద్రాలలో ఇన్ పేషెంట్స్ సంఖ్యను పెంచండి

- జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

నంద్యాల ప్రతినిధి, జూన్ 21, మనం న్యూస్ : సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఇన్ పేషెంట్స్ సంఖ్యను పెంచి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ వైద్యాధికా రులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ అన్ని సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఇన్ పేషెంట్స్ సంఖ్యను పెంచడంతోపాటు డాక్టర్లు రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే గర్భిణుల ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. రక్తహీనత తక్కువగా ఉన్న హై రిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించి క్రమ పద్ధతిలో ఐరన్ ఫోలిక్ మాత్రలు పంపిణీ చేయడంతో పాటు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏఎన్ఎం, ఆశ వర్కర్లు సంబంధిత గర్భిణీ స్త్రీల ప్రాంతాలలో పర్యటించి వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వో డా. వెంకటరమణ కలెక్టర్ ఆదేశించారు. ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య గుర్తింపు కార్డుల జనరేషన్ ను వేగవంతం చేసి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వోను ఆదేశించారు. వెలుగోడు, ఆత్మకూరు పట్టణాలలో కొత్తగా నిర్మించిన ఆసుపత్రులలో విద్యుద్దీకరణ పనులు త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని డిసిహెచ్ఎస్ జప్రుల్లాను కలెక్టర్ ఆదేశించారు. వైద్యాధికారులందరూ ముఖ ఆధారిత హాజరు తప్పనిసరిగా వేస్తూ



పని వేళల్లో రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలకు, గర్భిణీలకు ఐరన్ పోలిక్ టాబ్లెట్లు ఇవ్వడంతో పాటు విటమిన్-ఎ ద్రావకాన్ని క్రమం తప్పకుండా వేయించాలన్నారు. ఈ సమావేశంలో అన్ని ఆరోగ్య కేంద్రాల మెడికల్ అధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ హాస్టల్ వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి



కర్నూలు, జూన్ 21, మనం న్యూస్: విద్యార్థుల చేత బాత్రూమ లను కడిగించడమే కాకుండా వారికి అన్నం కూడా సరిగా పెట్టకుండా హాస్టల్ విద్యార్థులను వేధిస్తూ పైశాచికత్వ ఆనందాన్ని పొందుతున్న ఎస్సీ మేనేజ్మెంట్ కాలేజ్ హాస్టల్ వార్డెన్ వెంకటరెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు జి. వెంకటేష్ జి. మునిస్వామిలు డిమాండ్ చేశారు. సంక్షేమ భవన్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం డిడి. లక్ష్మీదేవి లేని పక్షంలో అక్కడున్న సూపర్డెంట్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు జి.వెంకటేష్ జి. మునిస్వామి లు మాట్లాడుతూ కర్నూల్ నగరంలోని స్థానిక కొత్త బస్టాండ్ మార్కెట్ పక్కన ఉన్న ఎస్సీ మేనేజ్మెంట్ కాలేజ్ హాస్టల్ లో వార్డెన్ ప్రశ్నించిన ప్రతి విద్యార్థి మీద కక్ష సాధింపు చర్యగా రౌడీలు, వీధి గుండాలతో విద్యార్థులను బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. విద్యార్థులు బాత్రూం కడగలేదన్న కారణంగా ఆ విద్యార్థుల రూములకు తాళాలు వేసి వారి సామాన్లు బయటకు వేశిరేశారని, ఇది ఏమని విద్యార్థులు అడిగినందుకు వార్డన్ వెంటనే పోలీస్ 100 కి డయల్ చేసి పోలీసులను పిలిపించి, విద్యార్థుల పైన ఫిర్యాదు చేయడం దారుణం అన్నారు. పోలీసులు కూడా విద్యార్థులను వీధి గుండాల్లాగా కొట్టడం బాధాకరమన్నారు. విద్యార్థులకు ఇచ్చే నిత్యవసర సరుకులు కూడా స్వాహా చేస్తున్నారనీ మండిపడ్డారు. ఇప్పటికైనా విద్యార్థుల పైన పోలీసులతో దాడి చేయించిన వార్డెన్ వెంకటరెడ్డిని సస్పెండ్ చేయాలని లేని పక్షంలో కలెక్టర్ సజన మేడంకి డిడి లక్ష్మీదేవి పైన ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర సహాయ కార్యదర్శి ఎస్. విజయ్ కుమార్ ,నగర నాయకులువిజయ్, ప్రసాదు, మధు, అశోకు, విద్యార్థులు కిషోర్, కష్ణ, వినయ్, రాజేష్ తదితర హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## 25న కర్నూలు ఫ్యాప్టో విద్యా సదస్సును విజయవంతం చేయండి



కర్నూలు, జూన్ 21, మనం న్యూస్ : ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యల పై ఫ్యాప్టో చేపట్టిన నిరసన కార్యక్రమం లో భాగంగా కర్నూల్ జిల్లా యందు జూన్ 25 ఆదివారం ఉదయం 9 గంటలకు కర్నూల్ జిల్లా పరిషత్ మీటింగ్ హల్ నందు విద్యా సదస్సు నిర్వహించబడుతుంది. ఈ సదస్సు కు ఫ్యాప్టో రాష్ట్ర నాయకులు, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు హాజరు అవుతారు. కావున కర్నూలు జిల్లా లోని ఉపాధ్యాయ, ఉద్యోగులందరు సదస్సు కి హాజరు కావాలని ఫ్యాప్టో కర్నూలు జిల్లా నాయకులు సంయుక్తంగా పిలుపుఇచ్చారు. ఇందులో భాగంగా ఎస్టియు జిల్లా కార్యాలయం నందు ఫ్యాప్టో యొక్క కార్యాచరణ, డిమాండ్స్ సంబంధించిన కరపత్రం ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఫ్యాప్టో కో చైర్మన్ ప్రకాష్ రావు, హాజరు అయ్యారు. కర్నూలు జిల్లా నలుమూలల నుండి అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు జూన్ 25 న జరిగే విద్యా సదస్సుకి హాజరు అయ్యి ఫ్యాప్టో కార్యచరణను విజయవంతం చేయా లని కోరారు. కర్నూల్ జిల్లా ఫ్యాప్టో చైర్మెన్ గొకారి, గట్టు తిమ్మప్ప ఫ్యాప్టో సభ్య సంఘాల నాయకులు మరియు కార్యకర్తలు సమిష్టిగ కషి చేసి సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో కోశాధికారి సేవాలాల్ నాయక్, రంగన్న ఎపిటిఎఫ్ 257, జయరాజు సుధాకర్ యుటిఎఫ్, నారాయణ హెచ్‌యంఎ, మరియనం దం ఎపిటిఎఫ్ 938, శేఖర్ మరియు నాగరాజు ఎస్టియు, కిషోర్ డి టిఎఫ్ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ నేటి సాయంత్రానికి 80 శాతం పూర్తి కావాలి

- పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్

నంద్యాల, జూన్ 21, మనం న్యూస్ : అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ గురువారం సాయంత్రంలోగా 80 శాతం పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ, నాడు నేడు ప్రగతి పనులపై మండలాల వారిగా సమీక్ష సమావేశం నిర్వహించారు. డీఈవో సుధాకర్ రెడ్డి, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారి లలిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ 80 శాతం పంపిణీ గురువారం సాయంత్రంలోగా ఖచ్చితంగా పూర్తి కావాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు సరఫరా చేసిన యూనిఫాం దుస్తులను వారం రోజుల్లో కుట్టించుకుని విద్యార్థులు ధరించి పాఠశాలలకు హాజరయ్యేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. సరఫరా చేసిన షూస్, పాఠ్యపుస్తకాలు విద్యార్థులు క్రమ పద్ధతిలో వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో తాను పాఠశాలల్లో తనిఖీ నిర్వహణ సమయంలో విద్యార్థులు యూనిఫామ్ దుస్తులు, షూస్ ధరించకపోతే సంబంధిత ఉపాధ్యాయులు బాధ్యత వహించాల్సి ఉంటుందని కలెక్టర్ ఆదేశించారు. మనబడి నాడు నేడు కింద ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన 8 రకాల సివిల్ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. బడి బయట ఉన్న బడి ఈడు పిల్లల సర్వేను పూర్తిస్థాయిలో పెండింగ్ లేకుండా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# కష్టపడి చదివితే ఎవరికైనా ఫలితం దక్కుతుంది : టిటిడి ఈఓ ధర్మారెడ్డి

- నిశ్చల్ నారాయణ్ ఫౌండేషన్ నుండి రూ.25 లక్షల విలువైన పుస్తకాలు అందజేసిన నిశ్చల్
- పాఠశాలలో చదివే విద్యార్థుల చదువులకు భరోసా ఇచ్చిన టిటిడి ఈ ఓ ధర్మారెడ్డి
- జీవితంలో ఏదైనా సాధించాలంటే కష్టపడాలి
- విద్యార్థులు జ్ఞాపక శక్తిని పెంపొందించుకోవాలి
- మనం ఏ స్థాయిలో ఉన్న మన విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కారణం
- నిశ్చల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నిశ్చల్ నారాయణ్







నందికొట్కూరు, జూన్ 21, (మనం న్యూస్) : జీవితంలో ఎవరైనా సరే కష్టపడితే తప్పనిసరిగా ఫలితం దక్కుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం ఈ ఓ ఏ వి ధర్మారెడ్డి పేర్కొన్నారు. నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలో ఉన్న జూపాడుబంగ్లా మండలం పారుమంచాల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో టిటిడి ఈ ఓ ఏ వి ధర్మారెడ్డి అధ్యక్షతన ఆయన పిలుపు మేరకు పాఠశాలకు నిశ్చల్ నారాయణ్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రూ.25 లక్షలు విలువైన ల్యాబ్ మెటీరియల్స్, పుస్తకాలను పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నిశ్చల్ ఫౌండేషన్ చైర్మన్ టిటిడి మాజీ బోర్డ్ డైరెక్టర్ నిశ్చల్ నారాయణ్, నాగేశ్వరరావు, పద్మావతిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టిటిడి ఈ ఓ ఏ వి ధర్మారెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలలోనే ఎంతో మంది చదువుకొని పెద్ద పెద్ద స్థాయిలో ఉద్యోగాల్లో ఉన్నారన్నారు. 1 తరగతి నుండి 10వ తరగతి వరకు నేను ఈ స్కూల్ లో చదువుకున్నానని గుర్తు చేశారు. ఈ స్కూల్లో చదివి ఈ స్థాయిలో ఉన్నారా అని ఆశ్చర్యపోయారని కానీ కష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చని పేర్కొన్నారు. ఈ సమావేశ ముఖ్య ఉద్దేశ్యం ఏమంటే నా మిత్రులు నాగేశ్వరరావు నాతో కలిసి టిటిడి బోర్డ్ మెంబర్ గా నాలుగేళ్లు కలిసి పని చేశారన్నారు. ఈయన కుమారుడు నిశ్చల్ నారాయణ్ చాలా ఇంటలిజెంట్ అని అన్నారు. అతి తక్కువ వయస్సులో మ్యాథ్స్ లో దిట్ట అని వారి ఫౌండేషన్ ద్వారా మా గ్రామంలో ఉన్న పాఠశాలకు నాలుగు ల్యాబ్ లు విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వాలని మా ఊరి పిల్లల్ని గొప్పగా చదివించాలనే సంకల్పంతో వారిని పిలవడం జరిగిందన్నారు. అందుకు నిశ్చల్ వారి ఫౌండేషన్ ద్వారా రూ.25 లక్షలు విలువైన నాలుగు రకాల ల్యాబ్ మెటీరియల్స్, పుస్తకాలు అందజేసేందుకు రావడం అభినందనీయమన్నారు. నిశ్చల్ నారాయణ్ తాను స్వయంగా తయారు చేసిన నాలుగు రకాల ల్యాబ్ లు ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ, మ్యాథ్స్ ల్యాబ్ కిట్లు, ఇచ్చిన మెటీరియల్స్ పై ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తారని బాగా నేర్చుకొని విద్యార్థులకు శ్రద్ధగా చదువులు చెప్పాలని అన్నారు. విద్యార్థులు కూడా శ్రద్ధగా విని బాగా చదువుకోవాలని అన్నారు. అవసరమైతే పాఠశాలకు నిశ్చల్ ఆధ్వర్యంలో ఫౌండషన్ తరపున ఇద్దరు ఉపాధ్యాయులను ఏర్పాటు చేసేందుకు కషి చేస్తామన్నారు. నిశ్చల్ ఫౌండేషన్ అధినేత నిశ్చల్ నారాయణ్ మాట్లాడుతూ మనము ఏ స్థాయిలో ఉన్న దానికి కారణం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులే కారణమన్నారు. ప్రతి విద్యార్థికి ఉపాధ్యాయులు మంచి విద్యను ఇస్తే తప్పకుండా విజయం సాదించవచ్చన్నారు. జీవితంలో విద్యార్థులు కష్టపడి చదివితేనే ఏదైనా సాధిస్తారన్నారు. చదువు విషయంలో ఏకాగ్రతను కోల్పోకూడదన్నారు. నేను సి ఏ 5సంవత్సరాల కోర్స్ చదివేటప్పుడు వంద మందిలో కేవలం ముగ్గురు మాత్రమే క్వాలిఫై అవుతారని అంతా కఠినమైన కోర్స్ అని అన్నారు.నాకు 9 ఏళ్ళ వయస్సులో గణితంలో అష్టావధానం చేశానన్నారు. 11 ఏళ్ళ వయస్సులో గణిత ప్రయోగశాలను డిజైన్ చేశానని 2006లో అప్పటి రాష్ట్రపతి తో అవార్డు అందుకున్నానన్నారు. ప్రతి సంవత్సరం కొత్త కొత్త డిజైన్స్ గణితంలో చేస్తూ వుంటానన్నారు. 2006లోనే గణితంలో రీసెర్చ్ మొదలు పెట్టానని అప్పటి రాష్ట్రపతి ఏపిజే. అబ్దుల్ కలాం పురస్కారం అందుకున్నామన్నారు. విద్యార్థులకు నిశ్చల్ నారాయణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందించే ఈ మెటీరియల్స్, ల్యాబ్స్ విద్యార్థులకు వారి భవిష్యత్‌కు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయులు చదువులు చెప్పాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు నిశ్చల్ పౌండషన్ వారు పుస్తకాలను అందజేశారు. పాఠశాలకు ల్యాబ్ మెటీరియల్స్ కిట్లు టిటిడి ఈఓఏ వి. ధర్మారెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి మాజీ బోర్డ్ మెంబర్ నాగేశ్వరరావు, ఆర్టీసీ నంద్యాల జిల్లా ఆర్ ఎం శ్రీనివాసులు, బిల్డర్, కాంట్రాక్టర్ ఏపి , తెలంగాణ నరెద్దుల శ్రీనివాస రెడ్డి, పి.ఆర్ డిఈ ఈదుల నాగిరెడ్డి, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, తర్తుర్ సర్పంచ్ నాగిరెడ్డి, గ్రామ పెద్ద లు ఈదుల నారాయణ రెడ్డి, యోగేశ్వర రెడ్డి, వైకాపా నాయకులు హేమశేఖర్ రెడ్డి, దేవ సహాయం, జూపాడుబంగ్లా ఎస్ఐ వెంకట సుబ్బయ్య, ఏఎస్ఐ మేరీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు లక్ష్మన్న, కష్ణయ్య, మద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో హిందూ ఆలయాల ఆస్తులకు బేషరతుగా రక్షణ కల్పించాలి

- విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ



కర్నూలు సిటీ, జూన్ 21, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్ లోనే కర్నూలు జిల్లా లో ఉన్న దేవాలయాలకు అత్యధికంగా మాన్యం భూములు కలవు. ఇందులో చాలా ఎక్కువ శాతం ఆక్రమణలకు గురయ్యాయి, ఐతే ఇటీవలి కాలంలో కర్నూలు నగర పరిధిలోని ఎంతో విలువైన 7.72 ఎకరాల భూమిని కమ్యూనిష్టు పార్టీ (సీ.పీ.ఐ.) పార్టీకి చెందిన వారు ఆక్రమించుకున్నారు. ఉదయం కలెక్టరేట్ వద్ద గల గాంధీ విగ్రహం ముందు విశ్వ హిందూ పరిషత్ - బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో జరిగిన నిరసన ధర్నాలో కర్నూలు జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ మాట్లాడుతూ ప్రజాస్వామ్య బద్ధంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ నిర్వహించిన వేలంలో 3 సం. ల అనుభవం కొరకు సం.85,000 రూపాయల కౌలుకు తీసుకున్నారు, ఐతే సదరు కౌలు దారులు ఆ భూమిని దున్నేందుకు వెళ్ళగా భూమిలో అక్రమంగా కొట్టాలు వేసి ఆక్రమించిన కమ్యూనిష్టు గూండా లను విషయాన్ని అడుగడానికి వెళ్ళిన కౌలుదారుడిని అతని అనుచరు లను దారుణంగా కొట్టి తరిమేశారు, ఈ విషయమై అటు దేవాదాయ శాఖ, మరియూ విశ్వ హిందూ పరిషత్,భా.జా.పా.నాయకుడు హరీష్ బాబులు వినతి పత్రం రూపంలో సుమారు రెండు నెలల క్రితం జిల్లా కలెక్టర్ దష్టికి, జిల్లా పోలీసు అధికారి గారి దష్టికి కూడా తీసుకురావడం జరిగింది ఐనా ఇప్పటి వరకూ ఈ విషయం పై ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం హిందూ దేవాలయాల ఆస్తుల పరిరక్షణపై అధికారులు నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతుంది ఇక మూడు రోజుల క్రితం దూపాడు గ్రామ శివారు, జాతీయ రహదారి 44 కు ఆనుకుని ఉన్న శ్రీ లక్ష్మీ జగన్నాథ స్వామికి చెందిన మాన్యం భూమి సర్వేనెం 66 లో ఉన్న 6.65 ఎకరాల భూమిలో 42 సెంట్లభూమి జాతీయ రహదారి 44 విస్తరణలో పోగా మిగిలిన 6.23 ఎకరాల భూమిని రిజిస్టరు లో లేని 60/3 సర్వేనెం.గా చూపి కేశవ రావు,నాగేశ్వర రెడ్డి అనే దూపాడు డీలర్ ఎక్కడి నుండో వచ్చి ఇక్కడ చిన్న పనులు చేసుకుంటూ జీవించే నిరుపేదలకు ప్లాట్లుగా వేసి 16 మందికి అమ్మి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని ఏకంగా అక్కడ అక్రమ నిర్మాణం చేపడుతున్నా కూడా సంబంధిత శాఖకు తెలియక పోవడం శోచనీయమని, దూపాడు గ్రామప్రజలు విశ్వ హిందూ పరిషత్ వద్దకు రాగా జిల్లా అధ్యక్షుడినైన నేను రాష్ట్ర బజరంగ్ దళ్ కన్వీనర్ ప్రతాప్ రెడ్డి దేవాదాయ శాఖ, నగరపాలక సంస్థ అధికారుల దష్టికి తీసుకువెళ్ళ గా సంబంధిత అధికారులు విచారించి సదరు భూమి దేవాదాయ శాఖకు చెందినదిగా ధవీకరించి అక్రమనిర్మాణాన్ని ఆపడం జరిగింది,ఎటువంటి ప్రలోభాలకు తావివ్వకుండా వెంటనే సదరు అక్రమ లనిర్మాణాన్ని కూల్చి వేసి శ్రీలక్ష్మీజగన్నాథ ఆలయ భూమిని రక్షించాలని, అలాగే డబ్బులు తీసుకుని నిరుపేదలను మోసం చేసిన నాగేశ్వర రెడ్డిని విచారించి సదరు బాధితులకు న్యాయం చేయాలని, దేవాలయం భూమిని ఆక్రమించి అమ్మినందుకు కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ జోహరాపురం నీలకంఠేశ్వర స్వామి ఆలయమునకు చెందిన 60 కోట్ల రూపాయల విలువైన భూములను అక్రమంగా ఆక్రమించిన కమ్యూనిష్టు గూండాలను ''పోలీసు చర్య'' జరిపి వెంటనే ఖాళీ చేయించాలని విశ్వ హిందూ పరిషత్ - బజరంగ్ దళ్ డిమాండ్ చేస్తున్నది.ఈ విషయంలో ఇకపై నిర్లక్ష్యం వహిస్తే జిల్లా వ్యాప్తంగా ఉద్యమం చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు భా.జా.పా. నాయకులు హరీష్ బాబు, బైరెడ్డి శబరి గారలు మాట్లాడుతూ రెండు నెలలుగా నీలకంఠేశ్వర స్వామి ఆలయం భూములను ఆక్రమించిన కమ్యూనిష్టు గూండాలను ఖాళీ చేయించడానికి ఎందుకని అధికారులు వెనకడుగు వేస్తున్నారనీ,రాజకీయమైన ఒత్తిడులు ఏవైనా పనిచేస్తున్నాయా అని నిలదీశారు,రాబొయే 10 రోజుల్లో సదరు భూమిని ఖాళీ చేయించక పోతే విశ్వ హిందూ పరిషత్,ఇతర ధార్మిక సంస్థల తో కలిసి మూకుమ్మడిగా మేమే వెళ్ళి ముష్కరుల బారి నుండి నీలకంఠేశ్వర స్వామి ఆలయ భూములను కాపాడతామని, అందుకు తాము తమ ప్రాణాలను కూడా లెఖ? చేయమని హెచ్చరించారు. అనంతరం డీ.ఆర్.ఓ. ధర్నా స్థలానికి వచ్చి విశ్వ హిందూ పరిషత్ వారు ఇచ్చిన వినతి పత్రాన్ని స్వీకరించి తగిన చర్యలు వెంటనే చేపడతామని తెలియజేశాక ధర్నాను విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో విశ్వ హిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు వాసుదేవయ్య, కార్యదర్శి మాళిగి భానుప్రకాష్, సహ కార్యదర్శులు గోవిందరాజులు, శివప్రసాద్, జిల్లా బజరంగ్ దళ్ కన్వీనర్ రాజేష్, భాజాపా నాయకులు రామచంద్ర నాయక్, నగర అధ్యక్షులు టీ.సీ.మద్దిలేటి, ఉపాధ్యక్షులు శివపురం నాగరాజు, కార్యదర్శి ఈపూరి నాగరాజు,నగర బజరంగ్ దళ్ కన్వీనర్ భగీరథ,ప్రఖండ బజరంగ్ దళ్ కార్యకర్తలు, కార్యదర్శులు, కుల సంఘాల నాయకులు, భాజాపా కార్యకర్తలు, హిందూ బంధువులు పాల్గొన్నారు.

# రీసర్వే పూర్తయిన 67 గ్రామాలకు సంబంధించిన 59 సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు

- జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య

కర్నూలు సిటీ, జూన్ 21, మనం న్యూస్ : జిల్లాలో రీ సర్వే పూర్తయిన 67 గ్రామాల్లోని 59 సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ సేవలను ప్రారంభించడం జరిగిందని, ప్రజలు ఆ సచివాలయాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని జాయింట్ కలెక్టర్ నారపరెడ్డి మౌర్య విజ్ఞప్తి చేశారు. బుధవారం జాయింట్ కలెక్టర్ ఈ అంశంపై మాట్లాడుతూ అమ్మకాలు, గిఫ్ట్ డీడ్, వీలునామా, మార్ట్ గేజ్ అంశాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ సేవలను ఈ సచివాలయాల నుంచే చేసుకోవచ్చని జాయింట్ కలెక్టర్ తెలిపారు. వీటితోపాటు మ్యుటేషన్స్, సబ్ డివిజన్స్, ల్యాండ్ కన్వర్షన్ సేవలు కూడా సచివాలయాల్లో అందుబాటులో ఉన్నాయని జెసి తెలిపారు. సచివాలయాలకు సంబంధించిన పంచాయతీ సెక్రెటరీ జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌గా వ్యవహరిస్తారని జెసి తెలిపారు. రిజిస్ట్రేషన్ అంశాలలో రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు పంచాయతీ సెక్రెటరీ లను గైడ్ చేస్తారన్నారు. సచివాలయాల్లో రిజిస్టర్ అయిన అన్ని వివరాలు సబ్ రిజిస్ట్రార్ కు వెళ్తాయని, వాటిని పరిశీలించి రిజిస్ట్రేషన్ అధికారులు ఆమోదం తెలుపుతారని జేసీ తెలిపారు. ఇప్పటివరకు 67 గ్రామాల్లోని 59 సచివాలయాల్లో 124 రిజిస్ట్రేషన్లు చేయడం జరిగిందని జెసి వివరించారు. రిజిస్ట్రేషన్ సేవలను ప్రారంభించిన సచివాలయాలు కల్లూరు మండలంలో ఒకటి, కోడుమూరు మండలంలో ఒకటి,కౌతాళం మండలంలో ఐదు, కోసిగి మండలంలో 6, మంత్రాలయం మండలంలో మూడు, నందవరం మండలంలో నాలుగు, గోనెగండ్ల మండలంలో ఏడు, ఎమ్మిగనూరు మండలంలో 12, పెద్దకడబూరు మండలంలో 11,ఆదోని మండలంలో ఒకటి, ఆలూరు మండలంలో రెండు, ఆస్పరి మండలంలో రెండు, దేవనకొండ మండలంలో రెండు, తుగ్గలి మండలంలో ఒకటి, పత్తికొండ మండలంలో ఒకటి అని జేసీ తెలిపారు.. ఇందులో కల్లూరు మండలంలోని పందిపాడు సచివాలయంలో అత్యధికంగా 64 రిజిస్ట్రేషన్లు చేసినట్లు జెసి వివరించారు జిల్లాలోని ప్రజలు సచివాలయాల్లో కల్పించిన రిజిస్ట్రేషన్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## పరిపూర్ణ ఆరోగ్యం కొరకు యోగ

- ఘనంగా యోగా దినోత్సవం



నందికొట్కూరు, జూన్ 22, (మనం న్యూస్) : మన పూర్వీకులు చాలా గొప్ప అద్భుతమైన సంపాదన అయిన యోగాను అందించారు. యావత్ ప్రపంచానికి యోగాను నడిపింది మన పూర్వీకులే, మనిషిలోని ఆందోళన తగ్గించడంతోపాటు, నాడీ వ్యవస్థను, జీర్ణవ్యవస్థను, హదయ స్పందనకు చురుకుగా వుచేందుకు ఇది తోడ్పడుతుంది. మన జీవితంలో నిత్యం యోగా చేస్తే, ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చును అని ఫస్ట్ క్లాస్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.పవన్ కుమార్ ఈ సందర్భంగా వివరించారు. మనిషిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే ప్రధాన క్రియాలతో యోగా ఎటువంటి, రోగం వచ్చిన తర్వాత బాధపడటం కంటే రోగాన్ని రాకుండా చేసే యోగ చాలా చక్కనిది అని గురువులు ప్రబోధిస్తున్నారు. జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నందికొట్కూరు కోర్టులో యోగ దినో త్సవం సందర్భంగా ఉపాధి యోగ గురించి అవగాహన కల్పించారు. ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం : నందికొట్కూరు ఫస్ట్ క్లాస్ జూనియర్ సివిల్ జడ్జి ఎం పవన్ కుమార్ అధ్యక్షత వహించగా అంతర్జాతీయ యోగా దినోత్సవం గురించి యోగా ఆసనాలు చేయించడం జరిగింది, యోగా జీవితం లో ఒక భాగం కావాలన్నారు, మన శరీరం ఒత్తిడికి గురి కాకుండా ఉండడం కోసం, మనశ్శాంతి కోసం, శారీరకంగా ఎదుగుదల కోసం, ఆరోగ్యంగా జీవించడానికి యోగాసనాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. యోగా కార్యక్రమంలో ఏపీపీ కిషోర్ కుమార్. ఏ జి పి నాగ శేఖర్ రెడ్డి. బార్ ప్రెసిడెంట్ భాస్కర్. వెంకట్ రెడ్డి శరభయ్య. కేశవులు. వెంకటేశ్వర్లు కోర్టు సిబ్బంది. జైపాల్. మదన్ గౌడ్. ఈశ్వరయ్య. ఓబులయ్య కోర్టు పోలీస్ సిబ్బంది.

## విద్యార్థుల మేధస్సు పెంచేందుకు క్విజ్ పోటీలు దోహదం చేస్తాయి

- జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ

నంద్యాల, జూన్ 21, మనం న్యూస్ : జి-20 ఈవెంట్‌లలో భాగంగా ఆర్థిక అక్షరాస్యత ప్రయత్నాలను ప్రోత్సహించడానికి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటలో తెలిపారు. విద్యార్థుల మేధస్సు పెంచేందుకు క్విజ్ పోటీలు దోహదం చేస్తాయన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు నంద్యాల జిల్లా కలెక్టర్, ఆదేశాల మేరకు బుధవారం జిల్లా వ్యాప్తంగా 8, 9, పదవ తరగతి చదువుతున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మండల స్థాయిలో ఆలిండియా ఆర్బీఐ స్కూల్ క్విజ్ 2023 నిర్వహించడం జరిగిందన్నారు. ఈ క్విజ్ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ, తతీయ స్థాయిలో నిలిచిన స్కూళ్ల విద్యార్థులకు ఈ నెల 28న జిల్లాస్థాయి క్విజ్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందన్నారు. అలాగే జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జూలై నెలలో రాష్ట్ర స్థాయి, రాష్ట్రస్థాయి తర్వాత జాతీయస్థాయిలో ఆర్బీఐ ఆధ్వర్యంలో క్విజ్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.



ఆరు నెలలుగా ఆడకపోయినా..

## పరువు నిలబెట్టింది అతనొక్కడే..

తాజాగా విడుదలైన ఐసీసీ ర్యాంకుల్లో భారత్‌కు నిరాశే ఎదురైంది. ముఖ్యంగా టెస్టు బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం ఆడుతున్న వారిలో ఒక్కరంటే ఒక్కరు కూడా టాప్-10లో చోటు దక్కించుకోలేదు. ఇక్కడ ఆశ్చర్యకర విషయం ఏంటంటే.. యాక్సిడెంట్ కారణంగా ఆరు నెలలుగా క్రికెట్కు దూరంగా ఉన్న రిషభ్ పంత్‌కు టాప్ టెన్‌లో చోటు దక్కింది. అతను పదో ర్యాంకులో ఉన్నాడు. ఇక డబ్ల్యూటీసీ ఫైనల్లో విఫలమైన విరాట్ కోహ్లీ మరో ర్యాంకు దిగజారి 14వ ర్యాంకుకు చేరుకున్నాడు. అతనిలాగే ఫెయిలైన ఛటేశ్వర్ పుజారా 25వ ర్యాంకులో ఉన్నాడు. బౌలర్ల ర్యాంకింగ్స్లో అశ్విన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఆల్రౌండర్ల ర్యాంకింగ్స్లో రవీంద్ర జడేజా, అశ్విన్ తొలి రెండు స్థానాల్లోనే ఉన్నారు. రోహిత్ శర్మ 12వ ర్యాంకులో కొనసాగుతున్నాడు. ఇక తొలి యాషెస్ టెస్టులో తేలిపోయిన ఆసీస్ బ్యాటర్లు కూడా తమ ర్యాంకులు కోల్పోయారు. ఈ మ్యాచ్కు ముందు టెస్టు బ్యాటర్లలో తొలి మూడు స్థానాలను ఆసీస్ ప్లేయర్లే ఆక్రమించారు. అయితే ఈ మ్యాచ్లో ఆస్ట్రేలియా గెలిచినా కూడా వాళ్ల ర్యాంకులు దిగజారాయి. ఈ మ్యాచ్కు ముందు ఆసీస్ మిడిలార్డర్ బ్యాటర్ మార్నస్ లబుషేన్ అగ్రస్థానంలో ఉన్నాడు. కానీ యాషెస్ తొలి టెస్టులో ఫెయిలయ్యాడు. అతనితోపాటు స్టీవ్ స్మిత్ ర్యాంకు కూడా దిగజారింది. మ్యాచ్కు ముందు అతను రెండో ర్యాంకులో ఉండగా.. రెండు ఇన్నింగ్స్‌ల్లో ఫెయిలైన అతను ఏకంగా నాలుగు స్థానాలు దిగజారాడు. ఈ మ్యాచ్లో అద్భుతంగా ఆడిన ఉస్మాన్ ఖవాజా రెండు ర్యాంకులు మెరుగై ఏడో స్థానానికి చేరాడు. ట్రావిస్ హెడ్ నాలుగో ర్యాంకుకు పడిపోయాడు. ఈ మ్యాచ్ రెండు ఇన్నింగ్స్‌ల్లో రాణించిన ఇంగ్లండ్ స్టార్ జోరూట్.. టెస్టు బ్యాటర్లలో అగ్రస్థానాన్ని సాధించాడు. మొత్తం 887 రేటింగ్ పాయింట్లతో తొలి ర్యాంకును తన కైవసం చేసుకున్నాడు. ఇక భారత ఆటగాళ్లు వెస్టిండీస్ పర్యటనలో రాణించి, తమ ర్యాంకులు మెరుగుపరచుకుంటారేమో చూడాలి.

## బీసీసీఐ షాకింగ్ డెసిషన్..
## భారీగా తగ్గిన టీమిండియా స్పాన్సర్‌షిప్ ధర..!

టీమిండియా లీడ్ స్పాన్సర్ హక్కుల కోసం బీసీసీఐ టెండర్లు పిలిచిన సంగతి తెలిసిందే. ఈ టెండర్లను ఈ నెల 26వ తేదీ వరకు కొనుగోలు చేసే అవకాశం కల్పించింది. ఈ క్రమంలోనే లీడ్ స్పాన్సర్ హక్కులకు కనీస ధరను రూ.350 కోట్లకు ఫిక్స్ చేసినట్లు బీసీసీఐ తెలిపింది. ఇటీవల టీమిండియా ఆడిన డబ్ల్యూటీసీ ఫైనల్లో స్పాన్సర్ లేకుండానే భారత జట్టు ఆడిన సంగతి తెలిసిందే. ఇంతకుముందు టీమిండియా స్పాన్సర్గా ఉన్న బైజూస్ చెల్లించిన దాని కన్నా ఇది తక్కువ అని తెలుస్తోంది. భారత జట్టు స్వదేశంలో ఆడే ఒక్కో మ్యాచ్కూ రూ.5.07 కోట్లను బైజూస్ చెల్లించేది. అదే కనుక ఐసీసీ, ఏసీసీకి సంబంధించిన టోర్నీల్లో అయితే మ్యాచ్కు రూ.1.56 కోట్లు చెల్లించేది. కానీ ఈసారి మాత్రం స్పాన్సర్ షిప్ హక్కుల కనీస ధరను బీసీసీఐ బాగా తగ్గించేసినట్లు తెలుస్తోంది. ఇది బీసీసీఐ తీసుకున్న తెలివైన నిర్ణయం అని నిపుణులు అంటున్నారు. ప్రస్తుతం అడ్వర్టైజ్మెంట్ మార్కెట్ను దృష్టిలో పెట్టుకొనే బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకుందని అభిప్రాయపడుతున్నారు. 'లీడ్ స్పాన్సర్ హక్కులకు చాలా రియలిస్టిక్గా కనీస ధరను బీసీసీఐ నిర్ణయించింది. ఇంతకాలం క్రికెట్పై భారీగా ఖర్చు పెట్టిన చాలా మంది స్పాన్సర్లు తమ ఖర్చును భారీగా తగ్గించేసుకుంటున్నారు' అని సదరు ఎక్స్పర్టులు చెప్తున్నారు.



ఈ క్రమంలో బీసీసీఐ చాలా తెలివిగా తమ స్పాన్సర్షిప్ ధరను తగ్గించిందని నిపుణుల అభిప్రాయం. కాగా, ఇటీవలే టీమిండియా టూల్ కిట్ స్పాన్సర్గా ప్రముఖ స్పోర్ట్స్ బ్రాండ్ ఆదిదాస్తో బీసీసీఐ ఒప్పందం చేసుకున్న సంగతి తెలిసిందే. ఐదేళ్ల పాటు ఈ ఒప్పందం అమల్లో ఉంటుంది. ఈ క్రమంలోనే లీడ్ స్పాన్సర్గా కూడా ఎక్కువ కాలం ఉండే సంస్థతోనే ఒప్పందం చేసుకోవాలని బీసీసీఐ భావిస్తోంది. మరి ఈ హక్కులు ఎవరికి దక్కుతాయో చూడాలి.


విండీస్‌కు తలనొప్పిగా మారిన భారత్ సిరీస్..

## టెస్టులు ఆడటం కష్టమేనా?

భారత్‌తో ఆడాల్సిన టెస్టు సిరీస్ షెడ్యూల్తో వెస్టిండీస్ జట్టుకు పెద్ద సమస్య వచ్చి పడింది. వచ్చే నెల 12న భారత్, విండీస్ జట్ల మధ్య తొలి టెస్టు ప్రారంభం అవుతుంది. అయితే ప్రస్తుతం ఈ జట్టు వరల్ కప్ క్వాలిఫైయర్స్ ఆడుతోంది. ఈ క్వాలిఫైయర్స్ ఫైనల్ ముగిసేది జులై 9న. అంటే ఇది ముగిసిన మూడు రోజుల్లోనే భారత్తో టెస్టులు ఆడాల్సి ఉంటుందా జట్టు. దానికితోడు వరల్ కప్ క్వాలిఫైయర్స్ జరుగుతోంది జింబాబ్వేలో. ఇక్కడి నుంచి భారత్‌తో తొలి టెస్టు జరిగే డొమినికాకు రావాలంటేనే రెండ్రోజులు పడుతుంది. అంటే ఇక్కడకు చేరుకున్నా కూడా కేవలం ఒక్క రోజు రెస్ట్ తీసుకొని ఐదు రోజుల పాటు ఆటగాళ్లు ఆడాల్సి ఉంటుంది. దీంతో విండీస్ క్రికెట్ బోర్డుకు పెద్ద తలనొప్పి వచ్చిపడింది. ముఖ్యంగా విండీస్ జట్టులో అన్ని ఫార్మాట్లు ఆడే జేసన్ హోల్డర్, కైల్ మేయర్స్, రోస్టన్ ఛేజ్, అల్జారీ జోసెఫ్ తదితరులు ప్రస్తుతం వరల్ కప్ క్వాలిఫైయర్స్ ఆడుతున్నారు. భారత్తో టెస్టులు ఆడే జట్టులో వీళ్ల పేర్లను కూడా విండీస్ బోర్డు ప్రకటించింది. దీంతో వీళ్లకు ఈ షెడ్యూల్ సమస్యాత్మకంగా మారింది. ఈ సమస్యను ఎలాగైనా అధిగమించేందుకు క్రికెట్ వెస్టిండీస్ (సీడబ్ల్యూఐ) ప్రయత్నిస్తోంది. దీని గురించి ఆ దేశ క్రికెట్ బోర్డు ప్రతినిధులు మాట్లాడుతూ.. వరల్ కప్ క్వాలిఫైయర్స్ ఫైనల్కు చేరడమే తమ లక్ష్యమని, దీంతో తాము వరల్ కప్కు అర్హత సాధిస్తామని చెప్పారు. ఈ ఫైనల్ ఓడినా, గెలిచినా అర్థం లేనిదని అభిప్రాయపడ్డారు. దీంతో తమ జట్టు ఫైనల్ చేరితే.. ప్రధాన ఆటగాళ్లందర్నీ భారత్తో సిరీస్ కోసం వెనక్కు పిలవాలని విండీస్ బోర్డు అనుకుంటున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సిరీస్ కోసం జులై 1వ తేదీనే విండీస్ చేరుకోవాలని భారత జట్టు అనుకుంటోందట. తద్వారా జెట్ లాగ్ పోతుందని, ఆటగాళ్లకు కూడా పరిస్థితులకు అలవాటు పడేందుకు సమయం దొరుకుతుందని బీసీసీఐ భావిస్తోంది. డబ్ల్యూటీసీ కొత్త సైకిల్ను భారత్ ఈ సిరీస్తోనే మొదలు పెడుతుంది. కాబట్టి ఈ సిరీస్ ఎలాగైనా గెలవాలని టీమిండియా పట్టుదలగా ఉంది.




మనం సినిమా
manamcinema



## సూర్య కంగువలో ఈ ప్రముఖ నటుడు.!

ప్రస్తుతం కోలీవుడ్ సినిమా నుంచి రాబోతున్న పలు భారీ చిత్రాల్లో స్టార్ హీరో సూర్య హీరోగా దిశా పటాని హీరోయిన్‌గా దర్శకుడు శివ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం కంగువ కోసం అందరికీ తెలిసిందే. ఇక ఈ భారీ చిత్రం షూటింగ్ ఇప్పుడు శరవేగంగా కంప్లీట్ అవుతుండగా ఈ సినిమాపై ఇప్పుడు లేటెస్ట్ అప్డేట్ ఒకటి బయటకి వచ్చింది.ఈ సినిమాలో అయితే కేజీఎఫ్ ఫేమ్ అలాగే రీసెంట్‌గా మన టాలీవుడ్ లో వాల్తేరు వీరయ్య, వీర సింహా రెడ్డి చిత్రాల్లో విలన్‌గా కనిపించిన ప్రముఖ నటుడు బిఎస్ అవినాష్ ఇప్పుడు సూర్య భారీ చిత్రంలో కూడా కీలక పాత్రలో చేయనున్నట్టుగా కన్ఫర్మ్ చేసారు. మరి ఈ చిత్రంలో తాను ఎలాంటి పవర్‌ఫుల్ రోల్‌లో కనిపించనున్నారో చూడాలి. ఇక ఈ చిత్రానికి అయితే దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా స్టూడియో గ్రీన్ మరియు యూవీ క్రియేషన్స్ వారు భారీ బడ్జెట్‌తో ఈ సినిమాని నిర్మాణం వహిస్తున్నారు.


## ఓజిపై శ్రీయ రెడ్డి ఇంట్రెస్టింగ్ కామెంట్స్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా యంగ్ హీరోయిన్ ప్రియాంక అరుల్ మోహన్ హీరోయిన్‌గా దర్శకుడు సుజీత్ తెరకెక్కిస్తున్న భారీ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం ఓజి కోసం తెలిసిందే. మరి ఈ సినిమా నుంచి అయితే ఒకో అనౌన్స్‌మెంట్ నెక్స్ట్ లెవెల్ హైప్ తీసుకొస్తుండగా మరి ఈ సినిమాలో స్పెషల్ ఎడిషన్ అయినటువంటి నటి శ్రీయ రెడ్డి లేటెస్టుగా ఓజి విషయంలో చేసిన పలు కామెంట్స్ అయితే వైరల్ గా మారాయి. మొదట ఈ సినిమా కథ విందాం అనేటప్పుడు రెగ్యులర్ కమర్షియల్ స్టోరీ ఏమో విని నో చెప్పేద్దాం అనుకున్నాను అని కానీ సుజీత్ చెప్పిన 5 నిమిషాల్లో ఒకే చెప్పేశానని చెప్పింది. అలాగే మొదట ఈ కథ నా రోల్ బాగా ఎగ్జైట్ చేయగా తర్వాత ఈ సినిమా కళ్యాణ్ గారి కోసం ఒకే చేసేశానని ఆమె తెలిపింది. అలాగే ప్రస్తుతం సలార్ తప్ప మరో సినిమా ఏది కమిట్ అవ్వకూడదు అని ఉన్న నేను ఓజి కంటెంట్ ఒప్పుకునేలా చేసింది అని అయితే శ్రీయ తెలిపింది. దీనితో ఈ కామెంట్స్ వైరల్‌గా మారాయి.





## నాని 30 : లేటెస్ట్ షూటింగ్ అప్‌డేట్




ఇటీవల దసరా మూవీతో పెద్ద సక్సెస్ సొంతం చేసుకున్న హీరో నాచురల్ స్టార్ నాని ప్రస్తుతం యువ దర్శకుడు షౌర్యువ్‌తో కలిసి తన కేరీర్ 30వ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ మూవీని వైరా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి, విజేందర్ రెడ్డి తీగల సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యువ సంగీత దర్శకుడు హేషం అబ్దుల్ వాహబ్ స్వరాలు సమకూరుస్తున్న ఈ మూవీ ఇప్పటికే దాదాపుగా 70 శాతం వరకు పూర్తి చేసుకోగా నెక్స్ట్ షెడ్యూల్‌ని కూనూరు లో నిర్వచనుందట యూనిట్. అలానే ఆగస్టు నాటికి ఈ మూవీ యొక్క షూట్ మొత్తం కంప్లీట్ కానుందట. కాగా ఈ యాక్షన్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్ మూవీని అన్ని కార్యక్రమాలు ముగించి క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు .

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.